# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 24 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


## శంభో శంకరుడు శోభయాత్రలో పాల్గొన్న టిడిపి జిల్లా




**కడప సిటీ మేజర్ న్యూస్:** కడప నగరంలోని మృత్యుం జయకుంట శివాలయంలో ఆదివారం శంభో శంకరుడు శోభయాత్రను టిడిపి జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరెడ్డి పూజలు చేసి హారతి ఇచ్చి టెంకాయ కొట్టి కడప నగరంలో పలు వీధుల గుండా శోభయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణార్థం, సర్వజన హితార్థము మహాకుంభమేళా సందర్భంగా మహాదేవుని శోభాయాత్రను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు . దేశవ్యాప్తంగా మహా కుంభమేళ జరుగుతున్నదని అందులో భాగంగానే కడప నగరంలో శోభాయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో కుల మతాలకతీతంగా శోభయాత్ర కార్యక్రమంలో మిగతా 2లో

### గ్రూపు 2 పరీక్ష కేంద్రాల వద్ద
## పటిష్ట బందోబస్తు



**కడప ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఏపిపిఎస్సీ గ్రూప్ – 2 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసుల భద్రతా చర్యలు చేపట్టారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లు, మొబైల్ ఫోన్లు, తదితరాలను ఎవరూ పరీక్షా కేంద్రాల్లోకి తీసికెళ్లకుండా అభ్యర్థుల ను క్షుణ్ణంగా తనిఖీ చేసి పోలీసులు పంపుతున్నారు. గ్రూప్ – 2 ఎగ్జామి నేషన్ కు సంబంధించి పరీక్షా కేంద్రానికి సమీపంలో ఉన్న జిరాక్స్ , నెట్ సెంటర్ లను మూసివేసేలా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 75 కేంద్రాల్లో 92,250 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు ఉదయం 10 గంటలకు నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పేపర్ 1, మధ్యాహ్నం 3 నుంచి సాయం త్రం 5: 30 గంటల వరకు పేపర్ 2 ఉంది. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.



## చమర్తి దమ్ము ప్రత్యర్థులకు దుమ్ము

- భూకబ్జాలపై కన్నెర్ర చేసిన అధికారపార్టీ
- కూల్చివేతల కొలిమిలో కాగిపోతున్న అక్రమార్కులు
- వైఎస్సార్సీపీ కోవర్టుల ఎత్తులు చిత్తు
- టీడీపీలో పరవళ్లు తొక్కుతున్న నూతనోత్సాహం
- అంతర్గత ఐక్యత సాధించడంలో చమర్తి జగన్ మోహన్ రాజు సఫలం

దమ్ము అనేది దుమ్ము కాదు ఎప్పుడు కలబెడితే అప్పుడు లేచి మీద పడటానికి. అదొక అణ్వాయుధం లాంటిది. తప్పనిసరి పరిస్థితులు ఏర్పడినప్పుడు మాత్రమే దాంతో పనిబడుతుంది. అన్నమయ్య జిల్లాలో అక్రమార్కుల ఆగడాలు శృతి మించడంతో టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు తన దమ్మేంటో చూపించాల్సిన పరిస్థితి వచ్చింది. ఫలితంగా ప్రత్యర్థి పార్టీ నాయకులతోపాటు సొంత పార్టీలోని కోవర్టులకు కూడా నిద్ర కరువైంది. మిగతా 2లో







## అవసరానికి పసుపు ఆసరాకి బులుగు

-ఊసరవెల్లి ని తలపిస్తున్న నాయకులు...

-రాజంపేటలో కొత్తపుంతలు తొక్కుతున్న రాజకీయం

-కోవర్టుల రాజకీయంతో బుక్కిరిబిక్కిరి అవుతున్న తెలుగు తమ్ముళ్లు

-కార్యకర్తల మనోభావాలతో ఆడుకుంటున్న నాయకులు

**అవసరానికి అధికారంలో ఉన్న టిడిపి, ఆసరాకి ప్రతిపక్షంలో ఉన్న వైసిపి ఇది పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న తంతు. అసలు కొందరు టిడిపి వైసిపి నాయకుల ఒప్పందాలపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలకు కూడా ముక్కున వేలేసుకుంటు న్నారు. అది ఎంతలా అంటే భవిష్యత్తులో రాజకీయం అంటే నమ్మకం పోయే అంతలా...**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజాసేవకు, నిస్వార్థానికి, ప్రాంత అభివృద్ధికి, నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారి ఉన్నతికి పాటుపడేలా వ్యవహరించడం ఆనాటి రాజకీయం. స్వార్థం, అవకాశవాదం, నమ్మకద్రోహం, డబ్బే పరమావధి అనేది నేటి రాజకీయం. రాష్ట్ర మొత్తం జరుగుతున్న రాజకీయం కంటే రాజంపేటలో జరుగుతున్న రాజకీయం చూస్తుంటే హౌరా ఊసరవెల్లికి అమ్మ మొగుళ్ళా ఉన్నారే అని అనిపించక మానదు. ఎందుకంటే బంపర్ మెజారిటీతో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వ నాయకుల కంటే ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ నాయకులతోనే చాలామంది ఆత్మీయ అనుబంధం కొనసాగిస్తూ అవసరానికి టిడిపిని వాడుకుంటూ ముందు చూపుగా ఆసరాకి వైసిపి నాయకు లతో చేట్టాపట్టాలు వేసుకొని తిరుగు తున్నారు. అయితే ఇలా వైసిపి నాయకులతో అనుబంధం కొన సాగిస్తున్న ఏ నాయకుడికి ఇక్కడి కార్యకర్తల మనోభావాలు కానీ, గతంలో వారు పడిన ఇబ్బందులు కానీ, కార్యకర్తలు నష్టపోయిన తీరు కానీ తెలియకపోవడం, ప్రస్తుతంఅధికారంలో ఉండడంతో ఏదోవిధంగా పెత్తనాలు కొనసాగించాలని ఆలోచనలతో కార్యకర్తల కంటే వారు బాగుండాలని మిగతా 2లో

## అట్టహాసంగా ఏఎస్ఆర్ సిల్క్ అండ్ టెక్స్‌టైల్స్ ప్రారంభం

- హాజరైన శ్రీశ్రీశ్రీ దివ్య జ్ఞానానందగిరి స్వామి
- తరలివచ్చిన రాజకీయ,వ్యాపార ప్రముఖులు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తొగటవీర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్,పట్టుచీరల వ్యాపారంలో 30 సంవత్సరాల అనుభవం కలిగిన శీలం రమేష్ బాబు,రమణమ్మల ఆధ్వర్యంలో చౌడేశ్వరి నగర్, 3వ వీధి,కదిరి రోడ్డు, నీరుగట్టువారిపల్లె నందు నూతనంగా నిర్మించిన ఏఎస్ఆర్ సిల్క్స్ అండ్ టెక్స్ టైల్స్ (అంజలి సిల్క్స్ శారీస్) షోరూం ప్రారంభోత్సవం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొగటవీర క్షత్రియుల కుల గురువు శ్రీశ్రీశ్రీ దివ్య జ్ఞానానందగిరి స్వామి హాజరయ్యారు. అదేవిధంగా రాజకీయ,వ్యాపార ప్రముఖులు తరలివచ్చారు. ముందుగా కుల గురువు ప్రత్యేక పూజలు నిర్వహించి శీలం రమేష్ బాబు, రమణమ్మ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమా నికి టెక్స్ టైల్స్ ప్రారంభోత్సవానికి హాజరైన నియోజక వర్గం వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,అనంత మునిశేఖర్,మోడెం సిద్ధప్ప,రామిశెట్టి నీలకంఠ, కమలామద్రి కృష్ణ,బండి పవన్ కుమార్,పురుం సహదేవ, చిప్పిలి మల్లికార్జున రెడ్డి,శ్రీకాంత్,మోడెం శివకుమార్ తదితరులకు శీలం రమేష్ కుమార్ దంపతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పట్టుచీరల వ్యాపారంలో అంచలంచెలుగా ఎదుగుతూ ఉన్నత స్థితికి ఎదగడం గర్వంగా ఉందన్నారు. గత 30 మిగతా 2లో



# తిప్పాయ పల్లెలో వరి రైతు విలవిల, అధికారులు స్పందించలేదని రైతులు ఆవేదన



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో పుల్లంపేట మండలం దేవ సముద్రం, తిప్పాయపల్లి మధ్యలో కడప, రేణిగుంట 220 కెవి లైన్ తెగి నేల మీద పడి మండుతున్నాయి. ఆదివారం కావడంతో అధికారులు కూడా సహకరించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.రైతులకు పూర్తి స్థాయిలో మంటలను ఆర్పడానికి ప్రయత్నం చేస్తున్నా, అనుభవం లేక మంటలు ఎలా ఆర్పుతున్నా తిరిగి మంటలు ఎగిసిపడి మండుతున్నాయని రైతులు భయాందోళనలతో ఆవేదన వ్యక్తం చేశారు. వరి పైరుకు పూర్తిగా అంటుకుంటే ఫైర్ ఇంజన్ తో కూడా మంటలను అదుపు చేయడం కష్టమని స్థానికులు తెలియజేస్తున్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు



**కేవి పల్లి మేజర్ న్యూస్:** పీలేరు మండలం తలుపుల పంచాయితీ పరిధిలో వెలిసినటువంటి శ్రీమద్ గుండాల మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు రాబోయే శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆదివారంపీలేరు సిఐ యుగంధర్ వారి సిబ్బంది తో కలిసి పర్యవేక్షించారు. . అక్కడ రాబోయే భక్తులందరూ వారి వాహనాలను ఒక క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసుకునే దానికి అనుకూలంగా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే భక్తులు దర్శనం చేసుకునే దానికి కూడా క్యూ పద్ధతిని అనుసరించి ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకునే దానికిగాను క్యూ లైన్స్ ఏర్పాటు చేయబడ్డాయి. అలాగే జెర్రీ స్నానాలు చేసే సమయంలో భక్తులు నీటి కుంటల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకొని, దేవాదాయ కమిటీ వారు సూచించిన ప్రదేశంలో మాత్రమే వారు స్నానాలు చేయవలెనని లోపల అనుమతి లేని ప్రాంతాలలో ఎట్టి పరిస్థితుల్లో ప్రవేశించవద్దని తెలియజేస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండవలెనని మనవి. దేవాలయ పరిసర ప్రాంతం అంతా కూడా సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంటుందని సీఐ యుగంధర్ తెలిపారు.

# పింఛన్ కోసం ఎదురుచూపులు ఫలించేనా

### -సామాన్యుడికి అందని ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం పేదవాడికి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అందని ద్రాక్ష లాగా ఉన్నాయి రాజకీయ పలుకుబడి ఉన్నవాళ్లు పింఛన్ కోసం అనేక ప్రభుత్వ లోపాలను వెతుకుతూ పింఛన్ రావడానికి వారు చేసే ప్రయత్నాలు ఫలించడంలో అధికారుల సహకారం పూర్తిగా ఉంటుంది. అదే సామాన్యుడి విషయానికి వచ్చేసరికి నిబంధనలు అడ్డు వస్తాయి 66 సంవత్సరాలు ఉన్న ఒక నిరుపేద తిమ్మాయిపాలెం పంచాయతీ తిమ్మాయిపాలెం గ్రామంలో సైకిల్ పైన ఐసుల అమ్ముకుంటూ జీవితాన్ని సాగిస్తూ ఉంటాడు అనేకసార్లు ప్రభుత్వ అధికారుల దగ్గరికి వెళ్లి తనకు పింఛన్లు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆ పేదవాడికి పింఛన్ అందకపోగా అతని జీవితం చాలా కష్టతరంగా ఉంది సచివాలయాలు ఏర్పడి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దగ్గరికి వెళుతున్నాయి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అందుతాయి అందులో సందేహమే లేదు అని ప్రభుత్వం ప్రకటనలో జారీ చేస్తూ ఉన్నప్పటికీ కూడా ఇలాంటివి ఇంకా ఎన్నో సంఘటనలు సమాజంలో ఉన్నాయి అనడంలో సందేహమే లేదు తిమ్మాయిపాలెం గ్రామం అతని పేరు షేక్ మౌలా వయస్సు 68 సంవత్సరాలు ఇతను రేషన్ కార్డు నంబరు 281 63 82 0 6 1 ఆధార్ కార్డు నెంబరు 75 0 6 91 1 82 63 అన్ని విధాల అర్హతలు ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం ఇతను పాలిట శాపంగా పరిమళించింది ఇతను స్వయంగా సచివాలయానికి వెళ్లి ఇంతకుముందు కొన్ని నెలల క్రితం పింఛన్ కోసం అప్లికేషన్ చేసుకున్న అప్లికేషన్ నెంబర్ %ాచీూ% 24 0102044182 నాకు ప్రభుత్వం నుంచి పింఛ న్ వస్తుందని ఎదురు చూస్తూ ఉన్నాడు పేదవాడికి ప్రభుత్వ పథకాలు ఏ స్థాయిలో అందుతున్నాయో ఇలాంటి సంఘటనలు చూస్తే స్పష్టంగా అర్థం అవుతుంది తక్షణమే మండల స్థాయి ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఇలాంటి నిరుపేదలకు పింఛన్ మంజూరు చేసే దానికి ప్రయత్నం చేయాలని రెండు చేతులు జోడించి ఆయన విజ్ఞప్తి చేస్తున్నాడు









# శంభో శంకరుడు శోభయాత్రలో పాల్గొన్న టిడిపి జిల్లా

**(మొదటి పేజీ తరువాయి)**పాల్గొనడం విశేషమని ఆయన తెలిపారు. ఈ శోభాయాత్ర కార్యక్రమంలో శివ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని వారికి కడప నగరం టిడిపి జిల్లా కార్యాలయం దగ్గర అందరికీ భోజన వసతి ఏర్పాటు చేశామని అన్నారు చాలా మంచి వాతావరణంలో శోభయాత్ర నిర్వహించడం కడప నగర ప్రజలు హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ శోభాయాత్ర కార్యక్రమంలో భజన బృందాలు కళాకారుల ప్రదర్శనలు మహిళలు కోలాట ప్రదర్శనలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషమని అన్నారు ఈ శోభాయాత్ర నగర ప్రజలను ఆకట్టుకున్నదని తెలిపారు కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు,నాయకులు బిజెపి జిల్లా నాయకులు ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు కడప ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవసరానికి పసుపు.... ఆసరాకి బులుగు...

**(మొదటి పేజీ తరువాయి)**ఉద్దేశంతో కార్యకర్తల కష్టాన్ని తాకట్టు పెడుతున్నారని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. రాజంపేట నియోజకవర్గంలో జరుగుతున్న విషయాలను చూస్తే తెలుగు తమ్ముళ్లు ఆవేదనతో రగిలిపోతున్నారు. అసలు అధికారంలో కూటమి ప్రభుత్వం ఉందోలేక వైసీపీ ప్రభుత్వంఉందో అర్థంకాని పరిస్థితుల్లో ఆక్రోషం ఆపుకోలేక నాయకులపై తిరగబడే పరిస్థితి ఏర్పడుతుంది.

**వారు చేయరు ఇంకొకరిని చేయనివ్వరు...**

రాజంపేట నియోజకవర్గంలో కొందరు నాయకులు వారు పార్టీ పటిష్టతకు కృషి చేయరు, ఎవరైనా చేసేందుకు ప్రయత్నిస్తే సహకరించరనే మాటలు జోరుగా వినిపిస్తున్నారు. రాష్ట్రమంతా కూటమి హెూరు కనిపించినా రాజంపేటలో ఘోర ఓటమిని చవిచూసినా ఇప్పటికీ కొందరి నాయకుల తీరు మారలేదంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. అసలు కార్యకర్తల మనోభావాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నాయకులు ఎంతటి వారో తెలియదు కానీ, అధిష్టానం వద్ద వారికి ఎంత విలువ ఉందో తెలియదు కానీ కార్యకర్తలు మాత్రం కొందరు నాయకులు వైసిపి కార్యకర్తలను నాయకులను ప్రోత్సహిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అమ్మనా బూతులు తిడుతున్నా స్మశానంలో ముగ్గు ఉండదు, రాజకీయ నాయకులకు సిగ్గుఉండదు అనేసామెతలాగా అలాగే వ్యవహరిస్తున్నారని పలువురు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి అధిష్టానానికి రాజంపేట నియోజకవర్గం పై అవగాహన ఉందో లేదో తెలియదు కానీ ఇక్కడ మాత్రం కొన్ని సామాజిక వర్గాలు ప్రభుత్వంలో తామే కీలకమంటూ చంకలు గుద్దుకోవడం తప్ప పార్టీ పటిష్టతకు గాని, ప్రతిపక్షం పై పోరాటాలకు కానీ మాత్రం ఆసక్తి చూపడం లేదని, అయినా బయట లోపల ఒకే విధంగా వ్యవహరించే నాయకులకు కాలంలో భవిష్యత్తులో కార్యకర్తలకు అండగా ఉండే నాయకుడు దొరకడం తెలుగు తమ్ముళ్ల అదృష్టం పై ఆధారపడి ఉందనీ, పరిస్థితి ఇలాగే కొనసాగితే అతి త్వరలోనే టీడీపీ జండా మోసేందుకు కూడా కార్యకర్త కరువయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

# అట్టహాసంగా ఏఎస్ఆర్ సిల్క్స్ అండ్ టెక్స్ టైల్స్ ప్రారంభం

**(మొదటి పేజీ తరువాయి)**సంవత్సరాలుగా వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను విక్రయిస్తూ నమ్మకానికి మారుపేరుగా నిలిచారని ప్రశంసించారు.ఆ చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో వారి వ్యాపారం అద్భుతంగా జరగాలని ఆకాంక్షించారు. అనంతరం శీలం రమేష్,శీలం రమణ మ్మలు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా వస్త్రవ్యాపారం లో వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలు విక్రయిం చామన్నారు. మా షోరూంపెల్లి పట్టుచీరలు ప్రత్యేకం కాగా చుడీదార్స్,లేడిస్ వేర్స్,జెంట్స్ వెర్స్,చిన్నపిల్లలకు అన్నిరకాల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వినియోగదారుల నమ్మకానికి తగ్గట్లు సరసమైన ధరలకే నాణ్యమైన వస్త్రాలను విక్రయిస్తామన్నారు.ప్రారంభ ఆఫర్ కింద అన్నిరకాల వస్త్రాలపై 20 శాతం రాయితీ అందజేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా తమ ఆహ్వానంమేరకు షోరూమ్ ప్రారంభోత్స వానికి విచ్చేసిన రాజకీయ,వ్యాపార ప్రముఖులు,తొగట వీర క్షత్రియ కుల బాంధవులు,శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం అతిథులు,ప్రజలకు విందు ఏర్పాటు చేశారు.



# చమర్తి దమ్ము.. ప్రత్యర్థులకు దుమ్ము

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

చమర్తి జగన్ మోహన్ రాజు అధికారపార్టీకి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ అధికారులు ఆయన మాటకు విలువ ఇచ్చేవారు కాదు. ఇక్కడున్న సొంత పార్టీ ప్రధాన నాయకులు కలిసొచ్చేవారు కాదు. ఈ పరిస్థితుల్లో ద్వితీయ శ్రేణి నాయకులు, ఇతర క్యాడర్ రాజును మెతక అనుకుంటూ గందరగోళంలో ఉండేవారు. ఎప్పుడైతే రాజంపేట తహసీల్దారు వైఎస్సార్సీపీ నాయకుల ప్రభావానికి లోనై శేషమాంబపురంలో టీడీపీ కార్యకర్త పంటను ధ్వంసం చేసిందో అప్పటినుంచి ఆయన తన దమ్మేంటో చూపించడం మొదలెట్టారు. ఆ తహసీల్దారును ప్రశంసించి అందరిపట్లా ఇలాగే నడుచుకోవాలని సున్నితంగా హెచ్చరించి వచ్చారు. రాజధానికి వెళ్లి ఇక్కడి పరిస్థితి వివరించి అధిష్టానం మద్దతు సంపాదించుకుని వచ్చి కూర్చున్నారు. అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీ యాజమాన్యం బోయినపల్లి స్మశానాన్ని ఆక్రమించి ప్రహరీ కట్టుకోవడం, చెరువులో రోడ్డేసుకుని గ్రామస్థులను స్మశానంలోకి పోకుండా అడ్డుకుంటూ ఉండటంపై దృష్టి పెట్టారు. ఫలితంగా వారం తిరక్కముందే అధికారులు అక్రమ కట్టడమైన ప్రహరీని కూల్చివేశారు. బోయినపల్లె వాసులు తమ స్మశానాన్ని పునరుద్ధరించుకుని బోర్డు పెట్టుకోగలిగారు. తర్వాత పది రోజులు తిరక్కుండానే ఎన్టీఆర్ నగర్లో అక్రమ కట్టడమైన షాపింగ్ కాంప్లెక్సును కూల్చివేశారు. ఈ సంఘటనపై ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి విమర్శలు గుప్పించారు. అంతలోనే ఆకేపాటి ఎస్టేట్ కబ్జాలపై విచారణ నిమిత్తం జేసీ కోర్టుకు కుటుంబ సమేతంగా రావాలంటూ ఆయనకు నోటీసులు అందాయి. ఇంకా పలువురు కబ్జాకోరులకు నోటీసులు అందుతూనే ఉన్నాయి.

**కోవర్ట్ ఆపరేషన్ను తిప్పికొట్టారు**

ఇదే సమయంలో టీడీపీ రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా వైఎస్సార్సీపీకి అనుకూలుడైన వ్యక్తిని నియమించుకోవడానికి ఆ పార్టీ నాయకులు పావులు కదిపారు. మంగంపేట మైన్సులో ఐదేళ్లపాటు ఏకచత్రాధిపత్యం వహించి వేల కోట్ల అక్రమార్జన చేసిన వారితో వందల కోట్లు పార్టీ ఫండ్ ఇప్పించైనా ఆ సీటు కొట్టేస్తామని విస్తృత ప్రచారం చేయించుకున్నారు. అయితే రాజు తనతో కలిసొచ్చే నాయకుల సపోర్టుతో ఆ కుట్రను సమర్థవంతంగా తిప్పికొట్టారు. తద్వారా సొంత పార్టీలోని అసమ్మతి నేతలకు కూడా అధిష్టానం వద్ద మంచి పేరు లేదని స్పష్టం చేయగలిగారు.

**పార్టీ క్యాడర్లో ఉత్తేజం**

ప్రత్యర్థి పార్టీ ప్రమేయంతో తన పార్టీ కార్యకర్తకు అన్యాయం జరిగితే ప్రత్యర్థి పార్టీకి చెందిన బడాబడా కబ్జాదారుల ఆక్రమణల కూల్చివేతకు రంగం సిద్ధం చేయడం, పార్టీ నాయకత్వం ఎక్కడ ప్రత్యర్థుల చేతికి పోతుందోననే భయాందోళనలను పటాపంచెలు చేయడం ద్వారా ఆయన తన దమ్ముతోపాటు అధిష్టానం వద్ద తనకున్న మంచిపేరునూ చాటిచెప్పుకొన్నట్లు అయింది. మొన్నటివరకూ చమర్తిని మెతక అనుకున్న టీడీపీ క్యాడర్ ఇదంతా చూసి ఆయన మెతక కాదని, మెతువులో గట్టి అని గ్రహించారు. రాజంపేట ప్రాతినిధ్యం ఆశిస్తున్న నాయకులు తప్ప మిగతా నాయకులు ఒకతాటిపైకి వచ్చేశారు. ముఖ్యమైన నాయకులు ఆయనతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వైఎస్సార్సీపీ నాయకుల కబ్జాలను తొలగించే వరకూ నిద్రపోమని శపథం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రస్తుతం రాజంపేట టీడీపీలో నూతనోత్తేజం కనిపిస్తోంది.

**కలిసొచ్చిన క్లీన్ ఇమేజ్**

రాజు కుటుంబం నైతిక విలువలతో బతుకుతున్నందున వాళ్లు ఎక్కడా అక్రమాలకు పాల్పడలేదు. అందువల్ల అన్న విజయ్ మోహన్ రాజుగానీ, తండ్రి సుబ్బరాజుగానీ ఆయనకు బలమయ్యారే తప్ప బలహీనతగా మారలేదు. అందువల్లే ఆయన ఎలాంటి తొట్రుపాటూ లేకుండా ఆక్రమణలపై ఉక్కుపాదం మోపగలుగుతున్నారు. అలాగే ఆ కుటుంబం నీతి, నిజాయితీలతో ఉంటుందనే పేరుండటం వల్ల అధిష్టానం ఆయన మాటకు విలువ ఇస్తోంది. మొత్తానికి రాజంపేటలో టీడీపీకి సరైన నాయకుడు, కబ్జాకోరులకు కరెక్టు మొగుడు దొరికాడని బాధితులు సంతోషపడుతున్నారు.







# వక్ఫ్ భూములలో అక్రమంగా ప్రవేశించిన వారిపై చర్యలు తీసుకోండి

– డీఎస్పీకి ఫిర్యాదు చేసిన ముస్లిం సంఘాలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని టిప్పు సుల్తాన్ మైదానం వక్ఫ్ భూములలో అక్రమంగా ప్రవేశించి, ముస్లింలు,జమాత్ పెద్దలకు ,ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు వ్యతిరేకంగా మాట్లాడిన పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ ముస్లిం మత పెద్దలు డిఎస్పి దర్బార్ కొండయ్య నాయుడుకు ఆదివారం సాయంత్రం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములు వక్ఫ్ బోర్డుకు సంబంధించినవని,దీనిపై సర్వ హక్కులు జామియా మసీదుకు చెందుతాయని ఓ.ఎస్.నెంబర్ 33/94లో 2005లోనే మదనపల్లి సీనియర్ సివిల్ కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.అయినప్పటికీ కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ సమాజంలో అలజడి సృష్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు కేర్ టేకర్ కమిటీ అధ్యక్షుడు సర్దార్,న్యాయవాది నాయబ్ సికిందర్ అలీ ఖాన్,అక్బర్ బాషా,ఖాజా హుస్సేన్, అహ్మద్ బాషా,షంషీర్,ఇంతియాజ్,జలాల్ సాహెబ్, ఖాసీం పెద్దసంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయిన కంది, మిరప పంట



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ఆదివారం సంబేపల్లి మండల కేంద్రం సమీపంలో దాసరివాండ్లపల్లెలో ప్రమాదవశాతుఅగ్నికిఆహుతిఅయిన కందిపంట, మిరప,టమోట,వివరాల్లోకివెళ్లేఆదివారం మధ్యాహ్నం దాసరివాండ్లపల్లెకి చెందిన బొడ్డు సరస్వతమ్మ కుంచెందిన కందిపంట దాదాపుగా 2 ఎకరాలు పూర్తిగా కాలిపోయింది మరో రైతు గాలివీటి నరసింహులు కుంచెందిన మిరపపంట దాదాపుగా ఒక ఎకరా కాలిపోయింది మరో రైతు గాలివీటి చిన్నప్పకుంచెందిన టమోటో పంట ఒక ఎకరా పాక్షికంగా దెబ్బతింది ఎంతో కష్టపడి చేతికి వచ్చిన పంట కాలిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు,ప్రభుత్వం ఆదుకోనేలా అధికార్లు చర్యలు తీసుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు



# ఉచిత వైద్యశిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన

– వాసవి,వనిత క్లబ్ ప్రతినిధుల హర్షం





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి వాసవి,వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో బెంగుళూరు నగరం వైట్ ఫీల్డ్ నందు గల మణిపాల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఆదివారం పట్టణంలోని సొసైటీ కాలనీ,రామాలయం పక్కన గల పీపల్ ట్రీ హైస్కూల్ నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని వాసవి, వనిత క్లబ్ ప్రతినిధుల హర్షం వ్యక్తం చేశారు.ఈ వైద్య శిబిరానికి మణిపాల్ ఆసుపత్రిలోని ఎముకలు కీళ్ల మార్పిడి నిపుణులు డాక్టర్ శివారెడ్డి,గుండె వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్ హర్నహళ్లి,గ్యాస్ట్రో ఎంటరాలజీ,జీర్ణాశయాంతర వైద్య నిపుణులు డాక్టర్ బాలాజీ లక్ష్మీ నారాయణ శెట్టి తదితరులు హాజరై వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు.సుమారు 200 మంది ప్రజల ఈ వైద్య శిబిరానికి విచ్చేసి పరీక్షలు చేయించుకున్నారు.అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ శివారెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో వాసవి,వనిత ఇంటర్నేషనల్ ముందు వరుసలో ఉంటుం దన్నారు.వారి సేవా కార్యక్రమాలలో మణిపాల్ ఆసుపత్రి భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు.ముందు ముందు మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం వాసవి,వనిత క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలకు అనేక రకాల సేవలందించడమే తమ లక్ష్యమని,ముఖ్యంగా ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వైద్యశిబిరాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎల్లంపల్లి ప్రశాంత్,తహసీల్దార్ ధనుంజయులు,సీఎస్పిటి ఫిరోజ్ ఖాన్ హాజరుకాగా, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కేఎస్ కృష్ణమూర్తి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ వి.వెంకటేష్ బాబు,వాసవి వనితాక్లబ్అధ్యక్షురాలుశ్వేత,ప్రధాన కార్యదర్శి భానురేఖ,కోశాధికారి సంధ్య,ప్రీతి,ఎంఎస్ ఫణికు మార్ ,నగేష్,వాసవి క్లబ్ అధ్యక్షులు అమరనాథ్ కొనగంటి,ప్రధానకార్యదర్శిమునిరాజ,కిషోర్ బాబు, మెడికల్ఇంఛార్జ్బికేఅనిల్,బి.మనోహర్,బివి కృష్ణారావు, శ్రీకాంత్,మునికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్న గూగూటికోన

– ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న 251 దేవతామూర్తుల విగ్రహాలు – ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి వెల్లడి





**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలంలోని బీరంగి పంచాయతీ,శంకరాపురం వద్ద ఉన్న గూగుటికోనలో వెలసిన బండెన్న స్వామి ఆలయం మహాశివరాత్రికి ముస్తాబవుతోంది.ప్రతి ఏడాది శివరాత్రికి ఈ ఆలయానికి తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట ప్రాంతాలే కాకుండా,పక్క రాష్ట్రమైన కర్ణాటక నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుం టారు. విద్యుత్ కాంతులతో ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతారు.ఈ ఏడాది ఆలయానికి వెళ్లే మార్గంలో ఆర్చి ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా ఇక్కడ ఏర్పాటు చేసిన 251 దేవతా మూర్తుల విగ్రహాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటు న్నాయి.ఆ విగ్రహాల ఎదుట చిన్న పిల్లలు సందడి చేస్తారు.ఈ సందర్భంగా ఆదివారం ఆలయ అర్చకులు,పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి మాట్లాడుతూ ప్రతి ఏడాది మహాశివరాత్రి వేడుకలను ఇక్కడ ఎంతో ఘనంగా జరుపుకునే సంగతి భక్తులకు తెలిసిందేనన్నారు.ఈ ఏడాది మరింత బ్రహ్మాండంగా మహాశివరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలతో పాటు సుల భంగా స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తున్నా మన్నారు.అదేవిధంగా మహాశివ రాత్రిని పురస్కరించుకొని స్వామివార్లను ప్రత్యే కంగా అలంకరించి అభిషేకాలు,విశేష పూజలు నిర్వహిం చడం జరిగిందన్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా శివరాత్రి ముందు రోజు 25వ తేదీ మంగళవారం శివకోటి అర్చన మరియు శివరాత్రి రోజుబుధవారం రోజున ఏదైనా కథ చెప్పు బడునని, చెక్కభజనలు తదితర ప్రదర్శనలు ఉంటాయన్నారు. అంతే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల కోసం ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంజరిగిందన్నారు.భక్తులు,దాతల సహకారం తో అత్యంత వైభవంగా మహా శివరాత్రి వేడుకలను నిర్వహి స్తామని ఆయన వెల్లడించారు. రెండు రోజుల పాటు ఈ వేడుకలు జరుగుతాయని భక్తులు బండెన్న స్వామి ఆలయాన్ని సందర్శించి,స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీవల్లి, దేవసేన, సమేత సుబ్రహ్మణ్యం స్వామి కళ్యాణం

కళ్యాణం తిలకించడానికి పోటెత్తిన మహిళా భక్తులు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి కనుమలోపల్లి సమీపాన వెలసిన శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మూల విరాట్ విగ్రహాలకు ఆదివారం ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో కళ్యాణం వైభోపేతంగా నిర్వహించారు స్వామి వారి కళ్యాణం తిలకించడానికి, కడప, సిద్ధవటం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీరయ్య శర్మ మాట్లాడుతూ కళ్యాణం సందర్భంగా గణపతి పూజ, పంచామృత అభిషేకాలు, మంగళ హారతి, హోమం, కంకణ ధార, కళ్యాణం జరిగిందని అన్నారు అనంతరం వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య, భక్తులు పాల్గొన్నారు



# 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

– ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్



**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** 2025-26 విద్యా సంవత్సరానికిగాను ఆరవ తరగతిలో ప్రవేశాలకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని తంబళ్లపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలోతెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 24 నుండి మార్చి 31లోపు ఆన్ లైనులో దరఖాస్తులు చేసుకో వాలన్నారు. విద్యార్థులుఏదైనా రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠ శాలలో 2023-24, 2024-25 రెండు సంవత్సరాలు చదివి ఉండాలని, 2024-25 విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసి ఉండాలన్నారు.ఓసీ,బీసీ విద్యార్థులయితే సెప్టెంబర్ 01,2013 ఆగష్టు 31,2015 మధ్య జన్మించి ఉండాలన్నారు.అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ విద్యార్థులైతే సెప్టెంబర్ 1,2011 నుండి ఆగష్టు 31,2015 మధ్యలో జన్మించి ఉండాలన్నారు.ప్రవేశ పరీక్షల రుసుము ఓసి,బీసీలకు 150 రూపాయలు, ఎస్సీ, ఎస్టీలకు 75 రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉంటు ది.ప్రవేశ పరీక్ష ఏప్రిల్20,2025 ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించబడతా యన్నారు. మరిన్ని వివరాల కొరకు ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్, ఎంఈఓ,డీఈఓలను సంప్రదిం చగలరన్నారు. ఈఅవకాశాన్నిమండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రేపు పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మండల కేంద్రం నందుగల ఎస్‌బివిడి సభ హై స్కూల్ నందు రేపు టాలెంట్ టెస్ట్ జరగనున్నది.ప్రతి ప్రభుత్వ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులకు మాత్రమే ఈ టాలెంట్ టెస్ట్‌లో అవకాశం కలదని ఎస్టియు మండల అధ్యక్షుడు సయ్యద్ సర్దాజ్ హుస్సేన్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష నిర్వహించి, పేపర్ వాల్యుయేషన్ పూర్తి చేసి మధ్యాహ్నం భోజనం తర్వాత విజేతలను ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా 5000 రూపాయల నగదు,ద్వితీయ బహుమతిగా3000 వేల రూపాయల నగదు తృతీయ బహుమతిగా 2000 రూపాయల నగదు తో పాటు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారులు జి.చక్రధర్ రాజు, డి. నాగ తిరుమల రావు హాజరవుతారని ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యలపై ఇంత నిర్లక్ష్యమా

### నెలలు తరబడి ఆ గ్రామాలలో ఇంటింటికి బియ్యం పంపిణీ చేరన వైనం




**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం రాష్ట్రవ్యాప్తంగా బియ్యం పంపిణీ చాలా ప్రాంతాలలో పకడ్బందీగా జరుగుతున్నప్పటికీ చిట్వేలి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థ లో కొన్ని గ్రామాలలో బియ్యం పంపిణీ ఇంటింటికి వాహనం ద్వారా ఇవ్వడం లేదు అనేకసార్లు సమస్యను అధికార దృష్టికి తెచ్చినప్పటికీ కూడా వారి స్పందన మాత్రం పూర్తిగా లేదు రాజు గుంట చెర్లోపల్లి చింతల చలికా అనుంపల్లి మైలపల్లి రాసపల్లి గొల్లపల్లి మాలేమారిపురం గరుగుపల్లి గ్రామాలలోని ప్రజలు బియ్యం తీసుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు ఆ సంబంధిత డీలర్ల ద్వారానే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో ఉన్న గోడం దగ్గరనే బియ్యం పంపిణీ చేస్తున్నారు అక్కడికి వెళ్లిన ప్రజలు గంటలు తరబడి ఎదురు చూడవలసిన పరిస్థితి వస్తుంది సమస్యను పరిష్కరించడంలో అధికారుల చొరవ చూపకపోతే మా సమస్యలు ఎలా తీరుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పేదవాడికి ఆకలి తీర్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్న మాట వాస్తవము రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం అమలు జరుగుతున్నప్పటికీ మేము చేసిన తప్పేంటి ఎందుకు మాకు వాహనాల ద్వారా బియ్యం పంపిణీ చేయలేదని ఆ గ్రామాల ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్న అధికారులు చిట్వేలి మండల అధికారుల నిర్లక్ష్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి తిరిగి ఇండియా వాహనాల ద్వారా మా గ్రామాలకు బియ్యం పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు సంవత్సరాల తరబడి వాహనాలు అలాగే ఉండడం వలన వాహనాల కూడా పూర్తిగా పాడైపోతున్నాయని రాజు గుంట సచివాలయానికి సంబంధించిన ఎండి యు వాహనం ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో ఉంది మాలే మార్ పురం పంచాయతీ సచివాలయానికి సంబంధించిన ఎండియు వాహనం ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో లేకపోవడంతో తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి తక్షణమే అధికారులు ఆ వాహనం మండలాధికా రులు స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వ ఆస్తికి రక్షణకు భద్రత కల్పించాలని ప్రజలు అధికారులకు గుర్తు చేస్తుంటే అధికారుల పనితీరు ఏ స్థాయిలో ఉందో అర్థం అర్థం చేసుకోవచ్చు మాకు న్యాయం జరగక పోతే జిల్లాస్థాయిలో జరిగే స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని ఆ గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు



## నేడు పీఎం కిసాన్ నిధులు విడుదల

### – మండల వ్యవసాయ అధికారి యు.మురళీ మోహన్



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** నేడు అనగా సోమవారం మండలంలోని లబ్దిదారు లైన రైతులకు పీఎం కిసాన్ నిధులు విడుదలవుతాయని నిమ్మనపల్లె మండల వ్యవసాయ అధికారి యు.మురళీ మోహన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 4808 మంది రైతులకుగాను రూ.96.16 లక్షల నిధులు లబ్ధిదారుల ఖాతాల్లోకి జమకానున్నా యన్నారు. ఒక్కొక్కరికి రూ.2 వేలు చొప్పున నగదు జమ అవుతుందన్నారు.కావున వ్యవసాయ అవసరాల కొరకు కేంద్ర ప్రభుత్వ సాయాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రోజు రోజుకు పెరుగుతున్న భూ సమస్యలు

### కార్యాలయం వద్ద ఘర్షణలు

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని జంగిటివారిపల్లె, మొలకలపాడు గ్రామానికి చెందిన రైతులు స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్దే బాహా బాహి ఘర్షణలకు దిగిన సందర్భం వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఇరు వర్గాలకు చెందిన భూములు కొన్ని రకాల ఇబ్బందులు ఎదురు కావడంతో కార్యాలయం వద్దకు రాగానే మాట మాట పెరిగి కార్యాలయం వద్దే బహిరంగంగా కొట్టుకు న్నట్లుస్థానికులు తెలిపారు. కేవలం భూ ఆక్రమణల పై కొన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో ఘర్షణ లకు దిగుతున్న సందర్భంలో ఎట్టకేలకు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలోనే కొట్టుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో భూ వివాదాలను అణచివేయాలని స్థానికులు కోరుతున్నారు.

# నూతన సూర్య భగవాన్ విగ్రహ ఆవిష్కరణ



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి కనుములోపల్లి సమీపాన వెలసిన శ్రీ ఉమాదేవి సహిత నీలకంఠేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం నూతన విగ్రహాలు ఆవిష్కరణ , శ్రీ పంచముఖ గణపతి, శ్రీ నీలకంఠేశ్వర మరక లింగేశ్వర స్వామి , శ్రీ ఉమాదేవి అమ్మవారు, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, సూర్యనారాయణ స్వామి , విగ్రహాలను ప్రతిష్ఠించడం జరిగిందని ఆలయ మరియు పరివాహ దేవతల నూతన విగ్రహగా ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా నిత్య పూజ, మార్జనలు, పీఠ న్యాసము, గర్తన్యాసము, రత్న న్యాసము, సుంహుర్తామునకు యంత్రస్థాపన, బింబ ప్రతిష్టలు, మూల మంత్ర హెూమములు, మహా మంగలి పూర్ణాహుతి, అగ్ని ప్రదక్షిణం, ప్రధాన కలశ, ఉద్వాసన, మహా కుంభాభిషేకం, అభిషేకాలు కలకళ వియోచనం, మొదలు పూజలు జరిగాయి అనంతరం కళ్యాణ కార్యక్రమం పాల్గొన్న భక్తులకు మధ్యాహ్న అన్నదాన కార్యక్రమం ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్వామి పూజ శ్రీ కృష్ణమాచార్య గురూజీ వచ్చిన భక్తులు స్వామివారి ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు అధినేత బాబు ఆలయ అర్చకులు, చైతన్య స్వామి భక్తులు పాల్గొన్నారు

## టిడిపిలో బిబి సైదు ఉన్నత పదవులను అలంకరించాలి

### – ఆ పార్టీ నాయకులు నాగూర్ వలి ఆకాంక్ష



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో ఉత్సాహం,చురుకుతనం కలిగిన యువ నాయకుడు బిబి సైదు అని ఆ పార్టీ నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) కితాబునిచ్చారు.శనివారం రాత్రి నాగూర్ వలి ఆధ్వర్యంలో సైదు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా వీరాభిమాని,తనకు ముఖ్య అనుచరుడు అయిన సైదు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిర్విరామంగా పనిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా ఎన్నికల సమ యంలో ఎమ్మెల్యే జహాగెలుపుకోసంయువతను సమ యాత్తం చేయడంలో క్రియా శీలక పాత్ర పోషించారని కొనియా డారు. తెలుగుదేశం పార్టీకి యువతే ప్రధాన బలమ ని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ టిడిపిలో యువతకు పెద్దపీట వేస్తున్నారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం అలుపెరుగని కృషి చేస్తున్న సైదు ఇలాంటి జన్మదినవేడుకలుమరెన్నోజరుపుకోవా లని, ఎమ్మెల్యే ఆశీస్సులతోభవిష్యత్తులో ఉన్నత పద వులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గిరీష్ కుమార్,గురునాథ్‌యాదవ్,ప్రసాద్‌దేవపట్ల, దొర స్వామినాయుడు,బాలమాలిశేఖర్,మండిపల్లి మధుసూదన్‌రెడ్డి,శంకర్,ఆషిక్, ప్రవీణ్ రాయల్, పూజారి ఆంజి,జబీ,సిద్ధిఖ్,దేవా,రవి తదితరులు పాల్గొన్నారు.

## సుప్రజా టెక్నాలజీస్‌తో మిట్స్ కళాశాల అవగాహన ఒప్పందం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** సైబర్ సెక్యూరిటీ రంగంలో పరిశ్రమ–విద్యా సహకారాన్ని పెంపొందించడానికి మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మరియు సుప్రజా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్,విజయవాడ,ఆంధ్రప్రదేశ్‌తో ఆదివారం అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేసింది.డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విద్యా ర్థులకు ఆచరణాత్మక శిక్షణ,ఇంటర్న్‌షిప్‌లువాస్తవ ప్రపంచ సైబర్ సెక్యూరిటీ సవాళ్లకు శిక్షణను అందించడం లక్ష్యంగా ఈ ఒప్పం దం కుదర్చుకున్నట్లుకళాశాలవైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పీ.రామనాథన్ అన్నారు.ఈ ఒప్పంద కార్యక్రమంలో ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ ఎస్.వి.ఎస్. గంగాదేవి ఒప్పందంపై సంతకం సుప్రజా టెక్నాలజీస్ వ్యవ స్థాపకుడు అండ్ సి.ఈ.ఓ సంతోష్ చలువాడిలు ఎంఓయుపై సంతకాలు చేశారు.ఈ సందర్భంగాడాక్టర్‌పి.రామానాథన్ మాట్లాడుతూ ఈ భాగ స్వామ్యం సైద్ధాంతిక అభ్యాసంపరిశ్రమఅవసరాలమధ్యఅంతరాన్ని తగ్గిస్తుందని, విద్యా ర్థులను సైబర్‌సెక్యూరిటీలోఅత్యాధునిక జ్ఞానాన్ని సన్నద్ధం చేస్తుంద న్నారు. సైబర్ సెక్యూరిటీ నిపుణులకు పెరుగుతున్న డిమాండ్‌తో,ఈ చొరవ ప్రతి భను పెంపొందిస్తుంది ఈ రంగంలో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణు లను సృష్టిస్తుందన్నారు.కార్యక్రమంలోముథురసన్,విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వ హిందు పరిషత్ కార్యాలయం ప్రారంభం



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనే సోఫ్ ఫ్యాక్టిరి దగ్గర విశ్వ హిందు పరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం రైల్వే కోడూరు ప్రఖండ అధ్యక్షులు దరిశ వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ప్రఖండ కార్యదర్శి ఉమ్మల రాజు సురేష్ రాజు చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విభాగ్ కార్యదర్శి శ్రీనివాసుల నాయుడు ,జిల్లా అధ్యక్షులు పోకల ప్రభాకర్ ,జిల్లా కార్యదర్శి రెడ్డయ్య రాజు,జిల్లాసహ కార్యదర్శి సుగవాసి మల్లికార్జున్, ప్రఖండ సహా కార్యదర్శి మణి , బజరంగ్దళ్ సంయోజక్ ఎల్లటూరి వెంకయ్య రాజు సహ సంయొజక్ కరుణాకర్ రెడ్డి భారతియ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు పులపత్తూరి రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## వివాహ వేడుకకు హాజరైన ముక్కా వరలక్ష్మమ్మ

**రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగళంపల్లిలో నరసింహులు, జ్యోతి ఆహ్వానం మేరకు వారి కుమారుడు పత్తూరి వెంకటేష్ , పద్మజ ల వివాహ వేడుకకు హాజరైన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ ,రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ ముక్కా రూపానంద రెడ్డిసతీమణిముక్కా వరలక్ష్మమ్మ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కుటమి నాయుకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సేవ చేయడం సంతృప్తి

### అభి ట్రస్ట్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు - ట్రస్ట్ చైర్మన్ ఎన్ విజయ్ బాబు



కమలాపురం, మేజర్‌న్యూస్ : సమాజసేవే లక్ష్యంగా అభి చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి కమలాపురం పరిధిలోనే కాకుండా జిల్లా చుట్టుపక్కల ఎన్నో విధాలుగా సేవ చేయడం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబుకు సాధ్యమైందని అనవచ్చు, వివరాల్లోకెళ్తే మనిషికి మనిషె సహాయపడాలి అనే గొప్ప సంకల్పంతో చిన్న చిన్నగా సహాయపడుతూ మరింత సేవ చేయాలని లక్ష్యంతో అభి చారిటబుల్ ట్రస్ట్ 2018లో స్థాపించి యాచకులకు అనాధలకు రోడ్ల పైన, రైల్వే స్టేషన్స్, బస్ స్టాప్ లో ఉన్నవారికి అన్నదానం చేయడం, చలి తీవ్రత గమనించి రగ్గులు పంచడం, సెట్టర్స్ ఇవ్వడం ఇలా చెప్పుకుంటూ పోతే ఆపద అంటే హాస్పిటల్లో ఉన్న వారికి రక్తదానం చేయడంలో ముందుండి సేవ చేయడం ఆయనకే సాధ్యం అయిందంటున్న కమలాపురం ప్రజలు, అలాగే పేద ప్రజలు అనారోగ్యంతో ఉన్నప్పుడు కుటుంబంలో పూట గడవడం చాలా కష్టం అది గమనించిన అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏదో ఒక విధంగా వారికి నిత్యవసర సరుకులు ఇవ్వడం, హాస్పిటల్ మందులు ఇప్పించడం, ఏ దిక్కు లేని వారిని ఆదరించి అనాధాశ్రమం వృద్ధాశ్రమాల్లో చేర్పించడంలో కూడా మానవత్వం చాటుకున్నారు, అలాగే ప్రపంచం తలకిందులైన ఒక క్షణంలో ఎవరి ఇంటికి వాళ్లే నిర్బంధన టైంలో ప్రజలకు సేవ చేయడంలో ముందుకొచ్చారు, కుటుంబంలోనే మనిషి చనిపోతే బయా భ్రాంతులకు గురైన ప్రజలు, చనిపోయిన వ్యక్తిని అంత్యక్రియలు చేయడానికి కూడా కుటుంబ సభ్యులు భయాందోళనకు గురైనప్పుడు మనిషికి మనిషికి ఉపయోగపడాలంటూ నేనున్నానంటూ ఎన్నో అంత్యక్రియలు చేసి సేవకుడు అనిపించుకున్నారు, అభి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నేటికీ 289 అంత్యక్రియలు చేయడం ఆయన సేవకు నిదర్శనం, ట్రస్టు ద్వారా బాడీ ఫ్రీజర్, అంతిమయాత్ర వాహనాలు ఏర్పాటు చేసి సేవా గుణం చాటుకున్నారు, వేసవికాలం సమయంలో పలుచోట్ల అభి ట్రస్ట్ ద్వారా చలివేంద్రాలు ఏర్పాటు చేసారు, ఆయన చేసే సేవలను గుర్తించి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబుకు నేషనల్ అవార్డు, ఉత్తమ సేవా పురస్కారం, కరోనా వారియర్, సేవా రత్న , గౌరవ డాక్టరేట్ ఇలా ఎన్నో అవార్డ్స్ ఆయన అందుకున్నారు, ఎంతో మంది గొప్ప వాళ్ళతో అందుకోవడం ఆయనకి సాధ్యం అయిందని చెప్పుకోవచ్చు, రాజకీయ నాయకులు, అలాగే మాజీ సిబిఐ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ, సినీ యాక్టర్స్ తో ఇలా ఎంతోమందితో అందుకున్నారు, దీనిపై ఆయనను వివరణ అడగగా.. డాక్టర్ ఎన్ విజయ్ బాబు మాట్లాడుతూ సేవ చేయడంలో ఎంతో సంతృప్తి కలిగిస్తుందని, దైవానుగ్రహం పొందుతామని, మరణం స్తంభవించే టయానికి నేను ఈ మానవులోకంలో ఏం చేశానో గర్వంగా చెప్పుకోగలనని అన్నారు, దేవుడిచ్చిన ఈ జన్మలో మనిషికి మనిషే సహాయ పడాలని అదే నా లక్ష్యం అని తెలిపారు, అభి చారిటబుల్ ట్రస్ట్ నేను స్థాపించి నాతోపాటు సహచర్లు సేవా గుణవంతులు హనుమంతు, రాము, భూపాలం, లక్ష్మణ్, సునీత, విల్సన్, సుధర్సన్ లతో కలిసి చేయడం జరిగిందన్నారు, ప్రతి ఒక్కరికి అభి ట్రస్ట్ ద్వారా మా విన్నపం వయసు మితమీరిన టైంలో అమ్మ నాన్నను ఎక్కడపడితే అక్కడ వదిలేయకుండా మీ పిల్లలను ఎలా చూసుకుంటారో అలాగే చూసుకోవాలని ఎందుకంటే ఏదో ఒక రోజు మనం కూడా ఈ వయసును వదిలి అదే వయసుకు రావడం తప్పదు మానవత్వంతో ఉండాలని కోరారు, అభి చారిటబుల్ ట్రస్ట్ అధికారులకు కూడా ఎప్పుడు అందుబాటులో ఉండి మంచి కార్యక్రమాలకు తోపడుతామన్నారు, మానవులంతా ఒకరికి ఒకరు సహాయపడి సేవ చేయడం కు ముందుకు రావాలని పిలుపునిచ్చారు..

## అభి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబు సేవలు



- అభి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో - సేవా కార్యక్రమాలు
- అనాధలకు అంత్యక్రియలు నిర్వహించడం..
- వేసవిలో చలివేంద్రలు ఏర్పాటు చేయడం
- చలికాలంలో అనాధలకు యాచకులకు దుప్పట్లు స్వేటర్ల పంపిణీ చేయడం..
- అనాధలకు అన్నదానం..
- ఆపదలో ఉన్నవారికి రక్తదానం..
- ఉచితంగా బాడీ ఫ్రీజర్, అంతిమయాత్ర వాహనాలు..
- పేదవారు అనారోగ్యంతో ఉంటే - హాస్పిటల్లో చూపించడం..
- ఏ దిక్కు లేని వారిని అనాధ ఆశ్రమంలో చేర్పించడం..











## హత్య కేసులో మహిళా అరెస్ట్



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: ఎర్రగుంట్ల మండలం చిలంకూరు గ్రామం ఉంది కంభం శివ రామిరెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి. చిలంకూరు గ్రామానికి చెందిన గని అరుణతో సు మారు రెండు సంవత్సర ముల నుండి అక్రమ సంబంధం పెట్టుకొని ఉండినట్లు ఈ విషయం కంభం శివరామిరెడ్డికి తెలిసి అరు ణను, ఆదెన్న ఇద్దరినీ మందనిచ్చినట్లు అయినా వారు అక్రమ సంబంధం కొనసాగిస్తున్న విషయాన్ని గని అరుణ కుటుంబ సభ్యులకు,గ్రామంలోని వారికి తెలియజేస్తానని కంభం శివరామిరెడ్డి అరుణను, ఆద్నెనను బెదిరించిన. అరుణ, ఆదేన్నలు పై విషయంగా కంభం శివరామిరెడ్డినీ చంపాలని పథకం వేసుకొని పథకం ప్రకారం కంభం శివరామిరెడ్డిని చిలుకూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న అరుణ ఇంటికి 15.02.2025 వ తేదీన రాత్రి సమ యంలో పిలిపించుకుని అరుణ ముందుగా ఏర్పాటు చేసుకున్న కారంపొడిని శివరామిరెడ్డి కళ్ళలో కొట్టగా అదే సమయంలో ఆదెన్న తాడుతో శివరామిరెడ్డి మెడకు గట్టిగా బిగించి చంపి, శవాన్ని ఎవరూ చూడకుండా అక్కడనుండి ఒక ఆటోలో తీసుకొని పోయి తొండూరు మండలం మల్లెల ఘాటు నందు పడివేసి నట్లు, శివరామిరెడ్డి యొక్క సెల్ ఫోను, చెప్పులను, అతని మెడకు వేసి చం పిన తాడును ఎవరికి తెలియకుండా ఉంచాలని అరుణ ఆదెన్నలు కాల్చి కాలి న తర్వాత బూడిదను కాలువలో పడేవేసినారు. కంభం శివరామిరెడ్డి భార్య రామలక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు ఎర్రగుంట్ల పోలీస్ వారు కేసు నమోదు చేసు కొని అనుమానిత మహిళ అయినా గని అరుణాని విచారించగా పై తెలిపిన విధంగా కంభం శివరామిరెడ్డిని అరుణ మరియు ఆదెన్న హత్య చేసిన విషయాన్ని అంగీకరించింది అని జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు మరియు ఎర్రగుంట్ల సీఐ తెలిపారు.

## హిందూ, ముస్లిం మనోభావాలు దెబ్బతీస్తున్న కూటమి ప్రభుత్వం



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఆదివారం వేంపల్లిలోని మైనార్టీ నాయకుని స్వగృహం నందు వేంపల్లి కి చెందిన వైసిపి మరియు కాంగ్రెస్ నాయకులు తిరుమల శెట్టి వేమయ్య ఆధ్వర్యంలో మహాశివరాత్రి తర్వాత జరగబోయే లక్కిరెడ్డిపల్లె గంగమ్మ జాతరలో మొక్కుబడి ఉన్న ఏ ఒక్క మొక్కుబడి ధారైనా ముద్దారు మాత్రమే చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం సిగ్గుచేటు. ఎన్నో సంవత్సరాల నుండి వస్తున్న ఆనవాయి తీని తీసివేసి ఇప్పుడు ఇలా చేయడం ఇది మైనారిటీ ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కూటమి ప్రభుత్వం యొక్క నిర్ణయమని వేంపల్లి మైనార్టీ నాయకులు షేక్ రఫీ, సయ్యద్ మా భాష, చక్రాయపేట మండలం వైసీపీ నాయకుడు ఈశ్వర్ రెడ్డి, వేంపల్లి వైసీపీ నాయకుడు పులిబండ్ల అనిల్, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి వేమయ్య ఆవేశపడ్డారు. ఇది హిందూ ముస్లింల మధ్య తగాదాలు పెట్టే చర్య తప్ప మరొకటి లేదు అని తిరుమల శెట్టి వేమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

## లింగమయ్య స్వామి కొండపై ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామపంచాయతీలో ముదిరెడ్డిపల్లె వద్ద ఉన్న లింగమయ్య స్వామి కొండపైన ధ్వజస్తంభాన్ని లింగారెడ్డి పల్లె గ్రామ పెద్ద, బొయిళ్ళ ,ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో, అవధూత బుగ్గయ్య స్వామి పర్యవేక్షణలో, దాతలైన కాశిరెడ్డి, పద్మావతమ్మ లు మరియు బసిరెడ్డి, జయరాం రెడ్డి ,వెంకటమ్మ, దంపతుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త బుబ్బయ్య స్వామి మాట్లాడుతూ లింగారెడ్డి పల్లె గ్రామ వాస్తవ్యులు ఓబుల్ రెడ్డి, అహర్నిశలు శ్రమించి ఈ కొండ పైన దేవాలయ ప్రతిష్ట, మరియు ధ్వజస్తంభం ఆవిష్కరణకు ముందుండి జయప్రదం చేసినందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ రెండు రోజులు భక్తులందరికి అన్నదాన కార్యక్రమం, ఏర్పాటు చేసిన కాశిరెడ్డి దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వచ్చిన భక్షాతులందరినీ ఆనందింప చేయుటకు లింగారెడ్డి పల్లె మురళీకృష్ణ కోలాటం ఎస్. భజన పుల్లయ్య బృందంచే చక్కటి శాస్త్రీయ కోలాట నృత్యాన్ని ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు . ఈ కార్యక్రమంలో కోలాట గురువులు, బద్వేల్ బాలగురయ్య, ప్రసాదరావు, ఎల్లయ్య, కీబోర్డు, ఉత్సలవరం నారాయణరెడ్డి, డోల్ బద్వేల్ రమణ, డప్పు ,సుధాకర్, సౌండ్ సిస్టం లక్ష్మీనరసింహ సప్లయర్స్ కలసపాడు, వీరందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని లింగమయ్య స్వామి భక్తులు ప్రజలు పాల్గొన్నారు

## ఎం.పి. అవినాష్‌రెడ్డిని సన్మానించిన బూత్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈగ యద్ధారెడ్డి



బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్: కడప పార్లమెంట్ సభ్యుడు అవినాష్ రెడ్డిని సన్మానించిన బూత్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈగ యద్ధారెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో బూత్ కమిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించి నందుకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాని, ఈ సందర్భంగా కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని కలిసి సన్మానించడం జరిగిందన్నారు. ఈ పదవి రావడం పట్ల నన్ను అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ సుధా, బద్వేల్ నియోజకవర్గ యువ నాయకులు ఆదిత్యనాథ్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, రాష్ట్ర సగర మాజీ కార్పొరేషన్ చైర్మన్ గానుగపెంట శ్రీనివాసులు, కూడా మాజీచైర్మన్ సింగసాని గురుమోహన్, వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి సుందర్ రామిరెడ్డి, బద్వేల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోపాల్ స్వామి, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## చెత్త సేకరణ సేవలను దుకాణదారులు వినియోగించుకోండి..!

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..







బద్వేల్, మేజర్‌న్యూస్. బద్వేల్ మున్సిపాలిటీలోని ప్రధాన రహదారులు వెంబడి ఉన్న దుకాణదారులు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చెత్త సేకరణ కోసం ప్రత్యేకంగా వాహనాల ద్వారా మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేశామని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారులు వెంబడి వ్యాపార నిమిత్తమై ఏర్పాటు చేసుకున్న దుకాణదారులు ఇష్టానుసారముగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సాయంత్రం వేళలో చెత్త సేకరణలో భాగంగా ప్రత్యేకంగా వాహనాల ద్వారా తొలగించేందుకు సిబ్బందిని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. బద్వేల్ పట్టణాన్ని చెత్తరహిత మున్సిపాలిటీగా చేయాలని దులసంకల్పంతో సిబ్బంది రాత్రింబవలు సేవలు చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు చెత్తను దంపు చేసి వాహనాల ద్వారా వచ్చే మునిసిపల్సిబ్బందికి అందజేయాలని ఆయన కోరారు. తనిఖీలో భాగంగాచెత్త సేకరణలో సిబ్బంది పలు సూచనలు ఇస్తూ దుకాణదారులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు గురి చేయకుండా వారి వారి దుకాణాలకు సంబంధించిన చెత్తను వాహనాల ద్వారా తీసుకెళ్లాలని ఆయన సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సానిటేషన్ అధికారులు అదేవిధంగా సిబ్బందిమున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ, ప్రేరణ తరగతులు



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని వెనుక బడిన తరగతుల వసతి గృహములకు సంబంధించి శిక్షణ మరియు ప్రేరణ తరగతులు గవర్నమెంట్ బి.సి బాయ్స్ హాస్టల్ దొమ్మరనంద్యాల నందు నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు ప్రముఖ మోటివేటర్, మానసిక నిపుణులైన డాక్టర్ నాగేశ్వర్ రావు, దానం సర్ (సైన్స్ నిపుణులు),భాస్కర్ రెడ్డి సర్ (ఇంగ్లీష్ నిపుణులు), వెంకట్రావ్ (గణితం నిపుణులు) మొదలగు వారు పాల్గొని తమ అమూల్యమైన సందేశాన్ని సలహాలను ఇచ్చారు. తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు పొందటం ఎలాగో చిట్కాలు ఇవ్వటం జరిగినది, విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఇష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, భావి భారత పౌరులుగా మహోన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు, వసతి గృహమునకు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించి 600లకు 600 మార్కులు తెచ్చుకోవాలని (ఐఐఐటి)లో సీట్ సాధించాలని ఉపదేశించారు. మైలవరం, జమ్మలమడుగు వసతి గృహ సంక్షేమ అధికారిని డి ఆర్. సుజాత దేవి, దొమ్మరనంద్యాల వసతి గృహ సంక్షేమ అధికారి అందె. వెంకటరెడ్డి ఆధ్వర్యములో జరిగినది. వసతి గృహ సిబ్బంది, ట్యూటర్స్ పాల్గొన్నారు.

## శేష వాహనం పైన శ్రీ భద్రకాళీ వీరభద్రస్వామి



చాపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని అల్లాడుపల్లి గ్రామంలో వెలిసినటువంటి శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు ఆదివారం శేష వాహనంపై రాత్రి 7గంటలకు స్వామివారు అల్లాడుపల్లి పురవిధుల్లో విహరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్క భజన, కోలాటాలు స్వామి వారిని కీర్తిస్తుండగా మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు కర్పూర హరతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ వార్షిక బ్రహ్మోత్స వాలల్లో శేషవాహనం ముఖ్యంగా దాస్యభక్తికి నిదర్శనం. ఆ భక్తితో పశుత్వం తొలగి మానవత్వం, దాని నుండి దైవత్వం, ఆపై పరమపదం సిద్ధిస్తాయని శాస్త్రం చెబుతోంది. అతి విశిష్టమైన శేష వాహనం పైన ఉన్న వీరభద్రస్వామి వారిని దర్శిస్తే మోక్షం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం.ఈ వాహనసేవలో ఆలయ కమిటీ చైర్మన్ పి.వీరనారాయణ యాదవ్, ఆలయ ఈవో శ్రీనివాస్ గౌడ్,అర్చకులు నరేంద్ర శర్మ, నాగ శివప్రసాద్ శర్మ, భరత్ కుమార్ శర్మ, రామ గోవిందయ్య శర్మ , మరియు ఆలయ సిబ్బంది పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమం

కలసపాడు, మేజర్‌న్యూస్ : పంచాయతీ కమీషనర్ మరియు డిపిఓ ఆదేశాల మేరకు కలసపాడు మండలము నందు అన్ని గ్రామ పంచాయతీ లలో డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి వి. మురళీ మోహన్ ఎంపీడీఓ మహబూబ్ బి పంచాయతీ కార్యదర్శి సూర రేణుక, పంచాయతీ కార్యదర్శులు. సచివాలయ సిబ్బంది మండలంలోని స్వచ్ఛభారత్ సిబ్బంది పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం



కడప, మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తిరుణాల మహోత్సవం సందర్భంగా బండలాగుడు పోటీలు బండలాగుడు ఘనంగా నిర్వహించారని శ్రీ పోలేరమ్మ తల్లి తిరుణాల కమిటీ శ్రీ శ్రీ పోలేరమ్మ తిరువనాల కమిటీ సభ్యులు కర్నాటి చంద్ర ఓబుల్ రెడ్డి, సుబ్బారెడ్డి, సంపత్ కమిటీ బృందం తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవి రెడ్డి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో ఉదయం నుండి అమ్మవారికి పూజలు బోనాలు నిర్వహించడం జరిగిందన్నారు భక్తులందరూ అమ్మవారి తిరుణాల మహోత్సవము నందు విలువ పాల్గొని అమ్మవారి కరుణ కటాక్షములు పొంది తీర్థప్రసాదములు స్వీకరించినారు. మధ్యాహ్నం దాతల సహాయంతో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు అనంతరం గొప్ప క్యాపియో చెక్కభజన వృషభరాజములచే బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## వైయస్ఆర్సీపీ ఎస్.సి. సెల్ కన్వీనర్‌గా అగ్రహారం రవి నియామకం



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల గ్రామంలోని వైసీపీ పార్టీలో ఒక కార్యకర్తగా పనిచేస్తూ ఉన్న అగ్రహారం రవికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల తాలూకా ఎస్సీ సెల్ కన్వీనర్ గా లింగాల గ్రామానికి చెందిన అగ్రహారం రవి,నియమించడం జరిగింది. లింగాల గ్రామానికి చెందిన అగ్రహారం రవి, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరియు ఎంపీ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ సెల్ పాయింట్ అధ్యక్షుడు రవి మాట్లాడుతూ నన్ను అన్నిటిలో ముందుకు నడిపిస్తున్న సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి, కోళ్ల భాస్కర్, వారికి హృదయపూర్వక ధన్యవాదాలు, అలాగే వైఎస్ఆర్సిపి పార్టీ బలపడేలా నా వంతు కృషి చేస్తానని రవి అన్నారు.

## కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి



కమలాపురం, మేజర్‌న్యూస్: మండలపరిధిలోని సి గోపులాపురం గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు చల్లా సుబ్బయ్య, గోర్ల ఓబయ్య కు చెందిన దాదాపు 53 గొర్రె పిల్లలు కుక్కల దాడిలో మృతి చెందాయని గొర్ల కాపరులు తెలిపారు గోపులాపురం గ్రామానికి చెందిన చల్ల సుబ్బయ్య.గొర్ల ఓబయ్య తమకున్న గొర్రెలను పాచికలపాడు గ్రామ పొలాలలోకి మేత కోసం తోలుకెల్లారు అయితే అక్కడున్న గొర్రె పిల్లలు మాత్రం కంచె ఏర్పాటు చేసి అక్కడే వదిలేశారు చుట్టుపక్కల తిరుగుతున్న కొన్ని కుక్కలు గొర్రెపిల్లలపై దాడి చేశాయి ఇందులో దాదాపు 53 గోరె పిల్లలు మృతి చెందాయని తెలిపారు. గొర్రె పిల్లలు మృతి చెందడంతో దాదాపు రెండు లక్షల నుండి మూడు లక్షల రూపాయలు నష్టపోయాం గొర్రెల కాపర్లు తెలిపారు. అప్పులు చేసుకుని గొర్రెలు తోలుకుంటూ జీవనం సాగిస్తున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలంటూ కన్నీరు మున్నీరవుతున్న గొర్రెల కాపర్లు.

## కలకుంట గ్రామానికి నా సొంత నిధులతో బస్ షెల్టర్ నిర్మిస్తా

### తెదేపా యువ నాయకులు పారిశ్రామికవేత్త కానాల మల్లికార్జున రెడ్డి



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : తన సొంత పంచాయతీ రేకలకుంట గ్రామానికి బస్సులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెదేపా యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి దృష్టికి ఆ గ్రామ ప్రజలు తీసుకెళ్లగా వారి ఇబ్బందులను గమనించిన యువ నాయకులు కానాల మల్లికార్జున్ రెడ్డి రేఖలకుంట గ్రామానికి తన సొంత నిధులతో బస్ షెల్టర్ ను తమ ప్రియతమ నాయకుడు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆశీర్వచనములతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి పర్యవేక్షణలో బస్ షెల్టర్ ను నిర్మించి రేకులకుంట గ్రామ ప్రజల కష్టాలను తీరుస్తానని ఆ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు అనంతరం రేకలకుంట గ్రామంలోని తేదేపా కార్యకర్త అబ్బులు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురికాక ఆయనను మాజీ ఎంపీపీ మాలేపాటి సుబ్బారావు తో కలిసి తన స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అనంతరం రేకలకుంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణ పనులు పరిశీలించి చర్చి నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తానని గ్రామస్తులకు తెలిపారు అనంతరం గొల్లపల్లి లోని ఓబయ్య కుమారుడు ప్రమాదానికి గురయ్యాడని విషయం తెలుసుకొని వారిని పరామర్శించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పుటాల శివ, రామాంజనేయులు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అధైర్య పడకండి మంచి రోజులు వస్తాయి

### ప్రతి ఒక్కరికి తోడుగా అండగా నిలుస్తా ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్క వైసిపి కార్యకర్తకు తోడుగా అండగా నిలుస్తానని ఎవరు అధైర్యపడవకండి మనకు మంచి రోజులు వస్తాయి అని కార్యకర్తల్లో అభిమానులలో ఎంపీ అవినాష్ రెడ్డి భరోసా కల్పించారు. ఆదివారం బద్వేల్ లో ఇటీవల అనారోగ్యంతో మరియు అకాల మరణంతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను అలాగే కూటమి ప్రభుత్వం లో అన్యాయంగా కేసులతో ఇబ్బందులు పెడుతున్న వారిని పరామర్శించిన పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి , బద్వేల్ ఎమ్మెల్యే సుధారాణి , నాయకులు ఆదిత్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తర్వాత పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం లింగాల మండలం అంబకపల్లి గ్రామంలో "ఆవులస్వామి" ఆరాధన మహోత్సవం పాల్గొని ఆవులస్వామికి, గంగమ్మ స్వామికి పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై కా ప నాయకులు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ చట్టానికి సవరణలకు వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ

### దేశానికి ఆర్థిక భద్రతను ఇచ్చేది ప్రభుత్వ రంగ సంస్థలే బ్యాంకింగ్ సంఘాలు



కడప సిటీ, మేజర్‌న్యూస్ : భారతీయ బీమా మార్కెట్లోకి పూర్తిస్థాయి విదేశీ బీమా కంపెనీలను అనుమతించాలన్న కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదనలని నిరసిస్తూ ఈరోజు ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్, కడప డివిజన్ ఆధ్వర్యంలో కడప ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ ప్రాంగణంలో ఎల్ఐసి సిబ్బంది నిర్వహించిన బ్యానర్ పై సంతకాల సేకరణ కార్యక్రమం జయప్రదం అయిందని బీమా కంపెనీ సంస్థ కార్మికనాయకులు పేర్కొన్నారు. సంఘం జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు అక్బర్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని తొలి సంతకం చేసి రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి రవిశంకర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి మద్దతుగా సంతకాలు చేసిన రాష్ట్ర పర్యాటకశాఖ రిటైర్డ్ డైరెక్టర్ గోపాల్, ప్రముఖ వైద్య నిపుణులు మహబూబ్ బాషా, వైవి యూనివర్సిటీ ప్రిన్సిపల్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూలి ప్రభుత్వ పూచి ఉన్న, దశాబ్దాల విశ్వసనీయత ఉన్న, సామాజిక బాధ్యత ప్రదర్శిస్తున్న ఎల్ఐసికి పోటీగా అమెరికాలో దివాలా తీసిన ఏఐజి, గోల్డ్ మెన్ సాక్స్ లాంటి విదేశీ కంపెనీలను మన గడ్డపైకి అనుమతించాల్సిన అవసరం లేదని అన్నారు. లిఎల్ఐసి సంఘాల నేతలు రఘునాథ రెడ్డి, సుదీకర్ మాట్లాడుతూలి ఇన్సూరెన్స్ చట్ట సవరణ బిల్లును హడావుడిగా ఆమోదింప చేసుకొని బీమా రంగంలోకి 100% ఎఫ్డిఐ అనుమతించాలన్న కేంద్ర ప్రభుత్వం ఆలోచన అప్రజాస్వామికమని అన్నారు. ఇందులో కొన్ని అంశాలు జాతీయకరణ లక్ష్యాలను దెబ్బతీసేలా, పాలసీదారులకు నష్టం చేసేలా ఉన్నాయని అన్నారు. బలమైన ఎల్ఐసినే శక్తివంతమైన భారతదేశానికి కీలకమని అన్నారు. బ్యాంకింగ్ రంగ సంఘాల నేతలు నాగసుబ్బారెడ్డి, అజీజ్, లలిత, జగదీష్, ప్రసన్న మాట్లాడుతూలి 2018 లో వచ్చిన ప్రపంచ ఆర్థిక సంక్షోభం నుంచి మన దేశాన్ని కాపాడింది ప్రభుత్వ రంగ సంస్థలేనన్న వాస్తవాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తు తెచ్చుకొని ఇన్సూరెన్స్ చట్టానికి తలపెట్టిన సవరణలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంతకాలు సేకరణ కార్యక్రమంలో వివిధ రంగాలకు సంబంధించిన వాకర్స్ నుంచి అనూహ్యమైన స్పందన లభించింది, ఈ సందర్భంగా ఎల్ఐసి పట్ల వారికున్న మొక్కవోని నమ్మకం మరోసారి వ్యక్తం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజుల రెడ్డి ( మెడికల్ రెప్స్), రంగనాయకులు (జెవివి), ఎల్ఐసి యూనియన్ నాయకులు అవధానం శ్రీనివాస్, శంకరరావు, కెసిఎస్ రాజు, కుమార్, రఘు, గౌస్, కిషోర్, రామకృష్ణారెడ్డి, చంద్ర, లక్ష్మయ్య, చిన్నయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పట్టాల మంజూరు కోసం మూడవ రోజు చేరిన నిరాహార దీక్షలు



గోపవరం, మేజర్‌న్యూస్: పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపాటి పిచ్చయ్య డిమాండ్ బద్వేల్ మున్సిపాలిటీ చెన్నంపల్లె పొలం 1566 లో పేదలు గుడిసెలు చిన్నపాటి రేకుల షెడ్లు వేసుకొని ఇంటి పట్టాలు మంజూరు చేయాలని నిరాహార దీక్షలు చేస్తున్న పేద ప్రజలకు మద్దతుగా పూలు అంబేద్కర్ రాజ్యాధికారి సమితి అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య దీక్షలను సందర్శించి వారికి మద్దతు తెలియజేయడం జరిగింది. ఆదివారం నాడు ఆయన దీక్షలను సందర్శించి మాట్లాడుతూ గత 10 నెలల కాలంగా నిరుపేదలైన పేద ప్రజలు గుడిసెలు వేసుకుని ఎండకు వానకు తట్టుకొని జానెడు జాగా కోసం నిరాహార దీక్షలు చేయడం ప్రజాస్వామ్య ప్రభుత్వంలో తీరని మచ్చ అని ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజల కోసం పని చేయాలి కానీ పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వారిని బెదిరించి ఆ భూములను బడా భూస్వాములకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం శోచనీయమన్నాడు. మూడు రోజులుగా నిరాహార దీక్షలు చేస్తూ ఉంటే అధికారులు వారిని పరామర్శించి వాళ్లు కోరే న్యాయమైన కోరికలను నెరవేర్చే ప్రయత్నం చేయాలి కానీ బెదిరించడం కూల తోస్తాం అనడం తగదు అన్నాడు. పేద ప్రజలకు న్యాయం చేయకపోతే ప్రజాసంఘాలను రాజకీయ పార్టీలను కూడగట్టి ఆందోళన కార్యక్రమాలు చేయడానికి వెనుకాడబోమని ఆయన హెచ్చరించాడు. దీక్షలో కూర్చున్నవారు సుబ్రహ్మణ్య కొరియం ప్రసాద్ రాజశేఖర్ అయ్యవారుమ్మ పెదరామక్క 34 మంది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగ వెంకటరమణ, సిపిఐ రూరల్ కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానియేల్, సిపిఐ నాయకులు సుబ్బారెడ్డి రాజశేఖర ప్రసాద్ పేద ప్రజలు పాల్గొనడం జరిగింది.

# బాలికలకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసిన వివేకానంద ఫౌండేషన్ సంస్థ




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ళ సర్కిల్ పరిధిలోని కమ్మవారిపల్లె, పెండ్లిమర్రి, వరికుంట్ల, కాసానగరం కస్తుర్భాగాంధీ బాలికల విద్యాలయాల్లో పదో తరగతి మరియు ఇంటర్ చదువుతున్న 331 మంది బాలికలకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది. అట్టలు, పౌచ్ లు, హాల్ టికెట్ కవర్లు, పెన్నులు, పెన్సిల్లు వంటి స్టేషనరీ సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దాతల సహాయంతో పేద విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. జీవిత లక్ష్య సాధన కోసం పక్కా ప్రణాళిక ఏర్పరచుకోవాలని, మొదటగా విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని విడనాడాలని ఆయన సూచించారు. పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు యం. రాజశేఖర్ రెడ్డి, కె. కిరణ్ కుమార్, జూనియర్స్ వాలంటీర్స్ పి. వివేకానంద రెడ్డి, పి. కుషల్ కుమార్ రెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ ఆవుల స్వామి ఆరాధన మహోత్సవం

లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని అంబక పల్లె గ్రామంలో వెలసియున్న శ్రీ అవధూత ఆవల స్వామి ఆరాధన మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. శివరాత్రి ముందు వచ్చే ఆదివారం రోజు ఆ గ్రామంలో ఆవుల స్వామి ఆరాధన ఉత్సవం తిరునాళ్ల ఘనంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలే కాకుండా భారీ ఎత్తున పక్క జిల్లాల నుంచి కూడా తరలివస్తారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇతర జిల్లాల ప్రజలు శ్రీ అవధూత ఆవల స్వామికీ ప్రతి ఆదివారము అక్కడికి తండోపతండాలుగా వచ్చి స్వామి వారిని దర్శించుకోవడం పెద్ద విశేషం విషపురుగులు అంటే పాములు కరిస్తే ఎవరైనా హాస్పిటల్ కి వెళ్తారు. ఇక్కడ ప్రజలు స్వామి వద్దకు వచ్చి కళ్ళల్లోకి కలకం, నుదుటన పసుపు బొట్టు, పచ్చి కొబ్బెర, వేపాకు ప్రసాదంతో ఎన్నో లక్షల మందికి బాగైందని అక్కడ ప్రజల నమ్మకం అలాగే అమ్మక పల్లి గ్రామానికి పాలకొండకు దగ్గర ఉన్న శ్రీ గంగమ్మ తల్లిని దర్శనం చేసుకుని అనంతరం ఆవల స్వామి వద్దకు చేరుకుంటారు. ఇది దశాబ్దాల కాలంగా వస్తున్న ఆనవాయితీ ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతూనే ఉంటుంది. రాత్రి 9 గంటలకు పంచరత్నములు, శ్రీ రామాంజనేయ యుద్ధం, గయోపాఖ్యానం, భవాని శ్రీను, వారణాసి, గొప్ప నాటక ప్రదర్శన డ్రామా, నిర్వహించారు. ఈ కార్యక్రమ మహోత్సవానికి.. భద్రత ఏర్పాట్లు కూడా రూరల్ సీఐ న్ వి రమణ ఆదేశాలతో లింగాల ఎస్ఐ మధుసూదన్ రావు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ తిరుణాలకు సంబంధించి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగురాదని, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని హెచ్చరించారు. ఏదైనా అసాంఘిక కార్యకలాపాలకు గాని ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అవధూత అవసరం దర్శించుకున్నందుకు పెద్ద పెద్ద సంఖ్యలో వచ్చారు.

# వైయస్సార్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడిగా బి.ఎస్ రమణా రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: వైయస్సార్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడిగా పీఎస్ రమణారెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.మరోసారి తనపై నమ్మకం ఉంచి బాధ్యతాయుతమైన పదవినీ అప్పజెపిన్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వైఎస్ భాస్కర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : వై ఎస్ భాస్కర్ రెడ్డి కి 74వ జన్మదిన సందర్బంగా స్థానిక జయమ్మ కాంప్లెక్స్ నందు కొంగణపల్లి రవి, దాసరి చంద్రమౌళి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగాధర్ రెడ్డి, నూరభాష్ సంఘ అధ్యక్షులు రసూల్, వైస్ చైర్మన్ హఫీజ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, పద్మనాభరెడ్డి, నాగరాజు, సోఫాలావీర, భాస్కరెడ్డి రమేష్. రాజేష్, హరి, ఏనుమాలకిట్ట, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

## అనాథ ఆశ్రమంలో వైయస్ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని అనాధ ఆశ్రమంలో కడియాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వైయస్ భాస్కర్ రెడ్డి జన్మదిన పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వైయస్ భాస్కర్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా కడియాల లక్ష్మి నారాయణ అన్న శ్రీ వీర నారాయణ అనాధ ఆశ్రమం నందు కేక్ కట్ చేసి వృద్ధులుకి రాత్రి భోజనాలు మరియు చీరలు పండ్లు, వారికి నిత్యవసర సరుకులు పంపిణి చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అనాధాశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన




పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పిల్లలు, పెద్దలు ఆటపాటలతో ప్రాంగణమంతా సందడిగా మారింది. ప్రభాకర్ లగ్జరీ విహార్, కమ్యూనిటీ లేఅవుట్ పులివెందులలి వారి సహకారంతో మాస్టర్ లోకేష్, అస్లాం, రాకింగ్ స్టార్స్ డ్యాన్స్ అకాడమీ, ధర్మవరంలి వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహా గణపతిం మనసా స్మరామి అంటూ సాగే ఈ పాటతో మొదలై ఆయుధ పూజ, ఇస్మార్ట్ శంకర్, రాను బొంబాయికి రాను, వచుండాయే ఫీలింగ్స్, సూసేకి.. అగ్గిరవ్వ మాదిరే ఉంటాడే నా సామి.. తదితెర పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకులు లోకేష్ మరియు అస్లాం, డ్యాన్స్ మాస్టర్ సర్వన్, రాజుల ప్రభాకర్ రెడ్డి, పరిపాలనా అధికారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అడవిని తపిస్తున్న క్రీడా మైదానం

**పాఠశాల సిబ్బంది పట్టించు కొన దాఖలాలు లేవు - ఇదే అదునుగా ముందు బాబులు పాగా వేశారు.**

**జడ్.పి. నిధులు ఉన్న పనులు కరువు**




నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలం జిల్లా పరిషత్ క్రీడా మైదానం అడవిని తలపిస్తుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మనమందన్న ఉన్న ఈ క్రీడ మైదానం పాఠశాలకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నందున దీనిని పట్టించుకున్న వారే కరువయ్యారు. ఏనాడు పాఠశాల సిబ్బంది వచ్చి క్రీడా మైదానం స్థితిగతులను గురించి కానీ క్రీడా మైదానం ఆవరణలోని పరిస్థితుల గురించి కానీ చూసి ఎరగదు. మైదానం లో ఎక్కడ చూసిన పొదలు పొదలు గా చెట్లు మలిచి అడవిని కల్పిస్తుందని స్థానికంగా ఉన్నవారు అంటున్నారు. జిల్లా పరిషత్ నుండి నిధులు తెప్పించి క్రీడా మైదాన అభివృద్ధికి సహకరించిన వారే లేకపోవడం మరో దురదృష్టకరం. అధికారంలో ఏ పార్టీ ఉన్న మండలంలోని ఈ క్రీడా మైదాన అభివృద్ధికి తోడ్పడిన నాయకుడే లేడని క్రీడాకారులు ప్రజలు గుసగుస లాడుతున్నారు. సాయంత్రం అయిందంటే మందు బాబులకు అడ్డా గా మారుతుంది. క్రీడా మైదానం ఎక్కడ చూసినా మందు బాటిల్లు , గుట్కా ప్యాకెట్లు, సిగరెట్ల తో నిండిపోయి దర్శనమిస్తుంది. మైదానంలో ఎవరికి వారే యమునా తీరే అన్న రీతిలో క్రీడాకారులు కరువై మందు బాబులు ఎక్కువయ్యారు. దీనిని ఎన్నిసార్లు ప్రభుత్వ పాఠశాలకు సమాచారం అందించిన మేము పోలీసులకు చెప్పాము వారు చూసుకుంటారు అని దాటివేత ధోరణిలో పాఠశాల సిబ్బంది ఉండడం దేనికి చిహ్నంగా ఉందో అర్థం కాని పరిస్థితి ఉంది. క్రీడా మైదానం చుట్టుపక్కల ఉన్న ప్రజలు చాలా సార్లు పిర్యాదులు ఇవ్వడం జరిగిందనీ కానీ ఏటువంటి ఫలితం లేదు అని వారు అంటున్నారు. ఇకనైనా ఈ గ్రౌండ్ పై పాఠశాల సిబ్బంది దృష్టి సాధించి క్రీడా మైదానం అభివృద్ధి చేయాలని క్రీడాకారులు, క్రీడా అభిమానులు, ప్రజలు కోరుకుంటున్నారు. వేచి చూడాలి ఇకనైనా ఈ మైదానం పై పాఠశాల ఎ నిర్ణయం తీసుకొంటారో వేచి చూడాలి.

# రైల్వే బ్రిడ్జి ఎత్తు తగ్గించవద్దు అంటూ గ్రామంలో గ్రామస్తులు ఆందోళన



కమలాపురం మేజర్ న్యూస్ : తమ గ్రామంలోకి వెళ్లే దారిలో రైల్వే బ్రిడ్జి కింద ఉన్న వంతెన ఎత్తును తగ్గించవద్దంటూ గోపులాపురం గ్రామానికి చెందిన శివరాంరెడ్డి బాలిరెడ్డి గంగిరెడ్డి తో పాటు ప్రజలు రైల్వే అధికారుల వద్ద నిరసన తెలిపారు ఆదివారం మండల పరిధిలోని గోపులాపురం గ్రామా సమీపంలో ఉన్న రైల్వే వంతెన వద్ద రైల్వే అధికారులు ఆదేశాల మేరకు రైల్వే సిబ్బంది బ్రిడ్జి ఎత్తు తగ్గించేందుకు కొలతలు తీసుకున్నారు ఆ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆ ప్రాంతానికి వెళ్లి బ్రిడ్జి ఎత్తు తగ్గించవద్దంటూ నిరసన తెలిపారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గోపులాపురం గ్రామానికి వెళ్లేందుకు ప్రధాన దారి ఇదేనని ప్రతిరోజు ప్రజలు ఈ బ్రిడ్జి క్రింద నుంచే వెళుతున్నామన్నారు ఈ దారి ఎత్తు తగ్గిస్తుండడంతో తమ గ్రామంలోకి ఏ వాహనాలు వెళ్ళవని వారు తెలిపారు ఈ విషయమై రైల్వే ఉద్యోగులు తమకేమీ సంబంధం లేదని పై అధికారుల ఆదేశాల మేరకు వచ్చామని గ్రామస్తులతో తెలిపారు కనీసం స్కూల్ వ్యాను అంబులెన్సులు కూడా వెళ్లకుండా ఉంటే తాము ఎలా బ్రతకాలని గ్రామస్తులు ఆవేదన తెలిపారు. గతంలో తమ గ్రామంలో ఉన్న రైల్వే గేటును మూసివేసారని ఇప్పుడున్న బ్రిడ్జిని కూడా ఎత్తు తగ్గిస్తే తమ పరిస్థితి ఏంటోని వారు ఆవేదన చెందారు కానీ రైల్వే అధికారులు మాత్రం ఇది నీరు వెళ్లడానికి మాత్రమే ఏర్పాటు చేశారని ప్రజలు వెళ్లడానికి రస్తా కాదు అంటున్నారని మరి మా ఊరికి దారేది అంటూ గోపులాపురం గ్రామస్తులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి కేశవరెడ్డి రాంబాబు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా మెడికల్ క్యాంపు నిర్వహణ



కలికిరి మేజర్ న్యూస్: శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కలికిరి మండలం మహల్లో సర్వేకల్ క్యాన్సర్ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్‌లో సంజీవిని ఉమెన్ హెల్త్ కేర్ పేరిట కలికిరి మండలంలో ఊరుల సర్వేకల్ క్యాన్సర్ అవగాహన, రక్షణ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించబడుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడికృతి ఆవరణలో సంజీవిని గ్రామీణ స్త్రీ ఆరోగ్య పరిరక్షణ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. తిరుపతిలోని ప్రముఖ మెడిగో హాస్పిటల్‌కి చెందిన గైనకాలజిస్టులు, తదితర వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. మహిళా గైనకాలజిస్ట పర్యవేక్షణలో పాల్గొన్న మహిళలందరికీ గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. 75 మంది మహిళలకు ఉచిత పాప్స్మియర్ టెస్టులు చేశారు. ఈ క్యాంపు లో పాల్గొన్న వారందరికీ ఉచిత మందులు పంపిణీ చేశారు. గ్రామీణ మహిళల్లోకి ఉపయోగపడేలా ఇంత మంచి ఉచిత వైద్య శిబిరాలు అందులోనూ ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం,ఉచిత గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయడాన్ని అందరూ మెచ్చుకున్నారు. ఇలాంటి వినూత్నమైన ఆరోగ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ అలాగే ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందిస్తున్న అరబిందో ఫార్మా ఫౌండేషన్ యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ పి వి బ్రహ్మారెడ్డి ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి హెచ్‌ఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శశి కుమార్ రెడ్డి డాక్టర్ జిలాని డాక్టర్ షమీం షబ్బీర్ భాషా, గడీ పల్లవోలు మర్రికుంటపల్లి పారపట్ల చీకటి పల్లి కొటాల గ్రామాల మరియు చుట్టుపక్కల పల్లెల మహిళలు 148 మంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కనుమ పోలేరమ్మ గుడి రథోత్సవం



బ్రహ్మంగారిమఠం, మేజర్ న్యూస్ : త్రికాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ సమీపంలో ఉన్న శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారికి బళ్లారి వాస్తవాలు క్రీ. శే భీమినేని చిన్న ఈశ్వరయ్య భీమినేని లక్ష్మీదేవి వీరి కుమారుడు భీమినేని కాశి నాయుడు లక్ష్మి గ్రామ ఉత్సవ రథమును బహుకరించారు. ఈ సందర్భంగా వారు ఆదివారం రథోత్సవంలో శ్రీ కనుమ పోలేరమ్మ ఉత్సవ విగ్రహాలను శ్రీ పోలేరమ్మ గుడి చుట్టూ ఊరేగింపు నిర్వహించారు. అలాగే మహిళలతో కోలాటం నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని ఘనంగా సన్మానించారు. ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. దాతలకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. అలాగే శ్రీ కనుమ పోలేరమ్మ గుడి ఉత్సవం భక్తులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పవన్ స్వామి, కేశవ స్వామి సిబ్బంది పవన్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మానవతకు బీరువ వితరణ

దాతల సహకారం ఎనలేనిది - మండలశాఖ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: సమాజంలోని అభాగ్యులకు, అనాధలకు, పేద ప్రజలకు అండగా నిలుస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు దాత బీరువ వితరణ చేసినట్లు వేంపల్లె మండలశాఖ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. ఆదివారం మానవత అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్ ఆధ్వర్యంలో మాసాంతర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవత లక్ష్యాలు, దిశానిర్దేశాలు, పలు సేవా అంశాలపై చర్చించారు. అలాగే ఫిజియోథెరపి వైద్యుడు, మానవత ఉపాధ్యక్షుడు డాక్టర్ యోగిస్వర్ బాబు తన సొంత నిధులతో బీరువ వితరణ చేయడం పట్ల కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రాంతీయ ఛైర్మన్ చల్లా బాలాజీ, కార్యదర్శి శివ, కోశాధికారి శ్రీకళ, సభ్యులు డాక్టర్ రాజారాం, డాక్టర్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వైఎస్ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసిన వైఎస్ఆర్ సీపీ నాయకులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం



లింగాల, మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వైఎస్ భాస్కర్ రెడ్డి 74వ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో రిటైర్డ్ ఉద్యోగి, వైఎస్ఆర్సీపీ నాయకుడు చంచల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వైయస్ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను వృద్ధుల సమక్షంలో నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ఈశ్వరయ్య వైసీపీ పట్టణ కన్వీనర్ హాలు గంగాధర్ రెడ్డి, దూదేకుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రసూల్, అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్, బలిజ సంఘం నాయకులు సోఫాల వీర, పెద్ద వీరయ్యలతో కలిసి వృద్ధుల చేత వైయస్ భాస్కర్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేయించి వృద్ధులకు తినిపించారు. అనంతరం ఒకరికొకరు కేకులు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ భాస్కర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మరిన్ని జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వృద్ధులకు స్వీట్లు, కేకులు పంపిణీ చేశారు. అలాగే వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్సిడిఎస్ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, ఎంపీ కార్యాలయ సిబ్బంది రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డితో మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి కలయిక



పులివెందుల మేజర్ న్యూస్ : ఏఐసిసి కార్యదర్శి,(మాజీ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ఎన్ ఎస్ యూ ఐ,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షులు)మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన నివాసం లో మర్యాదపూర్వ కంగా పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి కలవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ముందుగా చల్ల వంశీ చంద్ రెడ్డని దుశ్యాలువతో సత్కరించి పలు విషయాలను వారితో ముచ్చటించారు.

## ఎస్సీ ఎస్టీ కాలనిలో చెత్త వేరు చేయు విధానంపై అవగాహన కల్పిస్తున్న పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్



గోపవరం, మేజర్‌న్యూస్ గోపవరం మండలం గోపవరం గ్రామపంచాయతీ మజరా గ్రామాలైన శ్రీనివాసపురం ఎస్సీ ఎస్టీ కాలనీలు గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ రెండవ రోజు పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా కమీషనర్ ఆదేశాల ప్రకారం ఆదివారం ఉదయం గ్రీన్ అంబాసిడర్ల ద్వారా ప్రతి ఇంటి దగ్గర గ్రామంలోని సమూహాల దగ్గర అందర్నీ పిలిచి తడి చెత్తను పొడి చెత్తను వేరు చేయడం గురించి వాళ్ళు ఇంటి నుంచి వచ్చే చెత్తను ఎలా సపరేట్ చేయాలి తడి చెత్త అంటే ఏమిటి.. పొడి చెత్త అంటే ఏమిటి ప్రమాదకరమైన చెత్త అంటే ఏమిటి.. వాటిని సెపెరేట్ చేసి సంచుల్లో కానీ డస్ట్ పిన్నులో కానీ నింపి ప్రతిరోజు వారి ఇంటి దగ్గరికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు ఎలా ఇవ్వాలి అనే దాని పైన గ్రామంలో అవగాహన కార్యక్రమం చెప్పడమైనది ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు గ్రామంలో ఉన్న మహిళలు విద్యార్థులను పిలిపించి తెలియజేశారు.

## భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి మార్గం

### తులసి రెడ్డి



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి మార్గం అని రాజ్య సభ మాజీ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శ్రీ జగద్గురు ఆది శంకరాచార్య భాగవత సమాజం వారి ఆధ్వర్యం లో అనంతపురం జిల్లా యల్లనూరు మండలం వెన్నపూస పల్లిలో భాగవత సప్తాహం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఆధునిక మానవుడు అన్నీ వుండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు. ఈ పరిస్థితిలో భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. శ్రీమన్నారాయణుని దశావతార లీలా గాథా వైభవం శ్రీమద్ భాగవతం అన్నారు. ప్రహ్లాదుడు, ధ్రువుడు, అంబరీషుడు, ముచికుందుడు, కుచేలుడు, బలి తదితర భక్తుల గాథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్ష శాస్త్రమే భాగవతం అని తులసి రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీయుతులు బోగతి నారాయణ రెడ్డి, బాల కృష్ణా రెడ్డి,పురుషోత్తం రెడ్డి,శ్రీనివాస రావు, భోగతి బాల నాగమ్మ,,చెన్న కేశవ రెడ్డి,సూర్య నారాయణ రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, అయిచర్ రమణ, నాగరాజు, వినయ్,పెద్ద సంఖ్యలో భాగవతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదలను విస్మరిస్తే అదోగతే

### సిపిఐ పట్టణ కార్యదర్శి పి. బాలు



గోపవరం, మేజర్‌న్యూస్ : బద్వేల్ రూరల్ సి.కొత్తపల్లెలోని చంద్ర రాజేశ్వరరావు నగర్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 3వ రోజు రిలే నిరాహార దీక్షలు ను బద్వేల్ పట్టణ కార్యదర్శి పి.బాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలోని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలు నిలువ నీడలేక ఎర్రజెండా చేతబట్టి ప్రభుత్వ స్థలాలు నందు నివాస స్థలాలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న తరుణంలో ప్రభుత్వం కక్ష పూరితంగా పేదలపై కన్నెరజేసి గుడిసెలను కోల్చాలనుకోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. సర్వే నెంబర్ 1 నుండి 90 వరకు భూకబ్జాలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఈ ఆక్రమణల కారణంగా కోట్లాది రూపాయలు చేతులు మారాయని పేదవాడికి రెండు సండ్లు స్థలం కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడవవ రోజు రిలే నిరాహార దీక్షలలో ఎస్. రాజమ్మ కె.రామ లక్ష్మమ్మ.బి. పెంచలమ్మ ఏ. వెంకట లక్ష్మమ్మ. ఏ. శుభాన్ భి వై లక్ష్మి దేవి కే.విజయమ్మ అధ్యక్షులలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు. నాయకులు చేజర్ల రవి .వెంకటేష్. నవీన్ రాయల్. రామసుబ్బారెడ్డి. నరసయ్య. మహేష్ .తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి

### సీనియర్ నేత డా దాసరి రవిశంకర్



వేంపల్లి మేజర్ న్యూస్ : జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హైదరాబాద్ లోని అపోలో ఆస్పత్రిలో శనివారం వైద్య పరీక్షలు చేయించుకున్నారని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.వైద్య సిబ్బంది పవన్ కళ్యాణ్ కు స్కానింగ్,ఇతర పరీక్షలు చేశారని చెప్పారు.వైద్యులు నివేదికను పరిశీలించి పవన్ కళ్యాణ్ కు పలు సూచనలు చేయడంతో పాటు మరికొన్ని పరీక్షలు అవసరమని చెప్పారని అన్నారు.నేడు 24 సోమవారం వతేదీన మొదలయ్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యే విధంగా పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆ భగవం తున్ని కోరుకుంటున్నానని రవి శంకర్ తెలిపారు.

# గ్రూప్ 2 అభ్యర్థులతో ప్రభుత్వం చెలగాటం మంచిది కాదు

### యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్



కడప సిటీ, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రూప్-2 పరీక్షలను రోస్టర్ విధానంలో లోపాలు ఉన్నప్పటికీ, అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకుండా, ఫిబ్రవరి 23 ఆదివారం నిర్వ హించడంపై రాష్ట్రవ్యాప్తంగా యువజనులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రూప్ 2 మెయిన్ పరీక్షను తక్షణం రద్దు చేయాలని, పారదర్శకమైన విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని యువజన కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ డిమాండ్ చేశారు. గ్రూప్-2 నియామకాల్లో రోస్టర్ విధానం సక్రమంగా అమలు చేయకపోవడంతో అనేక అభ్యర్థులు ఎంపిక ప్రక్రియ నుండి వైదొల గించబడ్డాయన్నారు. ఈ లోపాలను సరిదిద్దే ముందు పరీక్షలు వాయిదా వేయా లని యువజనులు డిమాండ్ చేసినప్పటికీ, ప్రభుత్వం వారి ఆవేదనలను నిర్లక్ష్యం చేసిందన్నారు. రోస్టర్ వ్యవస్థపై స్పష్టత లేకపోవడం, ప్రభుత్వం యొక్క ఏకపక్ష నిర్ణయాలు యువజనులలో నిరుత్సాహాన్ని పెంచాయన్నారు. పరీ క్షలు నిర్వహించే ముందు అభ్యర్థుల ఆందోళనలను పరిష్కరించాల్సిందిగా డిమాండ్ వచ్చినప్పటికీ, ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఫిబ్రవరి 23 జరిగిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను తక్షణం రద్దు చేయాలన్నారు. రోస్టర్ విధానంలోని లోపాలపై లిలిస్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పార్టీల ప్రతినిధులు, సామాజిక సంస్థలతో సంప్రదించి, పారదర్శకమైన మార్గదర్శకాలతో పరీక్షలను మళ్లీ షెడ్యూల్ చేయాలన్నారు. భవిష్యత్తులో పరీక్షలు నిర్వహించేటప్పుడు అభ్యర్థుల సౌకర్యం, డిమాండ్లను ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఏపీ ప్రభుత్వం యువజనుల భవిష్యత్తుతో ఆట ఆడుతోందన్నారు. రోస్టర్ వ్యవస్థలో అన్యాయాలు, పక్షపాతపూరితమైన నిర్ణయాలు యువతలో అసంతృప్తిని పెంచాయి. ఈ పరీక్షలను రద్దు చేసి, యువజనులకు న్యాయం చేయాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరుతున్నామని బండి సుమంత్ కుమార్ పేర్కొన్నారు.

# ఘనంగా వైయస్ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని వైఎస్ఆర్సిపి సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి వైయస్ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. లింగాల మండల నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం లింగాల మండలం నాయకులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి శాలువా కప్పి పూలమాలవేసి సన్మానం చేశారు. అలాగే లింగాల మండలం నాయకులు అంబకపల్లి బాబుల్ రెడ్డి, సారథి చంద్రశేఖర్ రెడ్డి వైయస్ భాస్కర్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపాముని వారు అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు అన్నారు.అనంతరం లింగాల మండలం నాయకులు కడప ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసి వారికి శాలువా కప్పి సత్కరించారు.



# ఘనంగా వైయస్ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వైఎస్ఆర్సీపీ యువజన విభాగం అధ్యక్షులు రామ్ లక్ష్మణ్ రెడ్డి**



పులివెందుల, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్సీపీ నేత పులివెందు నియోజకవర్గ ఇన్చార్జి వైయస్ భాస్కర్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించిన రామ్ లక్ష్మణ్ రెడ్డి. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు రామ్ లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల శ్రీనివాస హాల్ దగ్గర శ్రీ వీరనారాయణ స్వామి అనాథ మహిళా అంధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అనంతరం రామ్ లక్ష్మణ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు వైయస్ భాస్కర్ రెడ్డి చేసిన సేవలు ఎవరు మర్చిపోలేర ని వైయస్ భాస్కర్ రెడ్డి ఇలాంటి మరెన్నో పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవాలని ఆయన సేవలు నియోజకవర్గ ప్రజలకు మరింత అవసరమని నియోజకవర్గ ప్రజల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అందరికీ సహాయపడే ఇటువంటి నాయకుడే ప్రజలకు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ యువ నాయకులు పి.మహేష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఎస్.నిలవర్దన్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ షమీముల్లా, షను, శ్రీను,తొండూరు మండల యూత్ నాయకులు మల్లికార్జున రెడ్డి, పవన్ ,హార్షద్, రఫీ ,మల్లీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రితీష్ రెడ్డి



అట్లూరు, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆదివారం అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు సురా గంగిరెడ్డి సోదరుడు సురా చిన్న గంగిరెడ్డి కుమారుడు అనంత కుమార్ రెడ్డి, లతా మంగేష్కర్‌ల వివాహ వేడుక కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, మండల ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు జయ క్రిష్ణారెడ్డి టిడిపి సీనియర్ నాయకుడు అల్లం వెంకటసుబ్బయ్య, టిడిపి యువ నాయకుడు గురు ప్రసాద్ రెడ్డి, రాజారెడ్డి,గోపాల్ రెడ్డి,కుప్పయ్య, బొగ్గుల సుబ్బారెడ్డి, జెసిబి సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి,పొత్తపి నరసింహ,ఈశ్వర్ రెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేత-జేఈ శివ దినేష్

వేంపల్లె మేజర్ న్యూస్ :పట్టణంలోని 11 కె.వి. దుర్గా గవిమల్లేశ్వర స్వామి దేవస్థానం ఫీడర్లోని కొన్ని ప్రాంతాల్లో మరమ్మతుల కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎపిఎస్‌డిసిఎల్ జేఈ శివ దినేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఎల్ సి తీసుకొని మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. కావున ఆ ఫీడర్ పరిధిలోని శ్రీరామ్ నగర్,చింతలమడుగు పల్లి క్రాస్,ఇమామ్ నగర్, పుల్లయ్య తోట,తదితర ప్రాంతాల్లో 24వ తేది అనగా రేపు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అన్నారు. దీనిపై ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వేంపల్లి, మేజర్‌న్యూస్: వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా),అవోపా మహిళా విభాగ్,నవీన్ న్యూరో కేర్ (కడప) సంయుక్త ఆధ్వర్యంలో వేంపల్లె పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా న్యూరో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి వెంకట సునీల్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కడపకు చెందిన ప్రముఖ న్యూరో వైద్యులు డాక్టర్ నవీన్ ప్రసాద్ 305 మందికి ఉచితంగా వైద్యమందించి మందులు పంపిణీ చేశారని తెలిపారు. ఇందులో భాగంగా షుగర్ వ్యాధి పరీక్ష,బీపీ వ్యాధి పరీక్ష, రూ.3,000ల విలువ చేసే ఎముకల సాంద్రత పరీక్ష, రూ.2,000ల విలువ చేసే నరాల పటుత్వ పరీక్షలు, తదితర జబ్బులకు వైద్య పరీక్షలు ఉచితంగా చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అవోపా మరియు అవోపా మహిళా విభాగ్ కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# విపశ్యన ధ్యానంతో జ్ఞాపకశక్తి, సృజనాత్మకం పెంపుదల

**ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా**



వేంపల్లె, మేజర్‌న్యూస్: విపశ్యన ధ్యాన సాధన ద్వారా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, సృజనాత్మకం పెంపుదలకు దోహద పడుతుందని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. ఆదివారం ట్రిపుల్ ఐటీలో విపశ్యన ధ్యాన పరిచయ సదస్సు నిర్వహించారు. గతేడాది అక్టోబర్ మాసంలో పియూసి-1 విద్యార్థులకు ప్రాథమిక ధ్యాన శిక్షణ అందించారు. మంచి స్పందన రావడంతో శనివారం మరికొన్ని నూతన ధ్యాన పద్ధతులను పరిచయం చేశారు. అలాగే ఆదివారం పియూసి-2 విద్యార్థులకు ప్రాథమిక ధ్యాన సాధనను ట్రిపుల్ ఐటీ అధికారులు ప్రవేశపెట్టారు. దీంట్లో 20 మంది విపశ్యన ధ్యాన ఉపాధ్యాయులు, 15 మంది యోగలయ వాలంటీర్లు పాల్గొన్నారు. దాదాపు 3500 మంది విద్యార్థులకు ధ్యాన సాధన అందించారు. వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, మైత్రిభావం పెంపుదలకు విపశ్యన ధ్యానం ఎంతో ఉపయోగకరమని నిర్వహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ ఏఓ రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్, రాఘవరెడ్డి, తిలక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా కొప్పుల శివ యాదవ్



కడప మేజర్ న్యూస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా కడప నియోజకవర్గానికి చెందిన కొప్పుల శివ యాదవ్ ను నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది కొప్పుల శివ యాదవ్ బీసీ సంఘాల లో దశాబ్దల కాలంలో ఎనలేని కృషి చేయడం వల్ల వైసీపీ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి జిల్లా అధ్యక్షులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కి పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి కి మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా కి కడప నగర మేయర్ కొత్తమద్ది సురేష్ బాబు కి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ రాచగొల్ల రమేష్ యాదవ్ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ బాధ్యతను వైయస్ఆర్సీపీ పార్టీ అభ్యున్నతి కోసం ప్రజా సంక్షేమ దర్శనీకత కోసం ముఖ్యంగా కిందిస్థాయిలో పార్టీకి మూల స్తంభాల లాంటి కార్యకర్తల కోసం వెచ్చిస్తానని నాకు ఇచ్చి నటు వంటి పదవీ బాధ్యతలను అలంకార ప్రాయంగా కాకుండా గురుతర బాధ్యతతో నిర్వర్తిస్తానని తెలియజేశారు.

## కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఎలక్ట్రిషన్, వర్కర్ల నూతన కన్వీనర్ ఎన్నిక**




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని వివేకానంద భవనము నందు సిఐటియు ఆధ్వర్యంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మరియు వర్కర్ ల యూనియన్ సమావేశం నిర్వహించారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవప్రసాద్ మాట్లాడుతూ భవన నిర్మాణము మరియు ఇతర నిర్మాణ కార్మికుల కొరకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారన్నారు. ఎలక్ట్రిషన్లు ప్రభుత్వ ద్వారా పొందిన గుర్తింపు కార్డులను ప్రతి సంవత్సరము లేదా ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రైవేట్ ఎలక్ట్రిషన్‌లు ప్రమాద బీమాకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు కార్డులు పొందాలన్నారు. పూచీ కత్తులేని సబ్సిడీ రుణాలు ప్రభుత్వం అందించాలన్నారు. ఎలక్ట్రిషన్ లో ఐటిఐ చేసినవారికి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.కార్మికులకు ప్రమాదబీమా 10 లక్షల వరకు పెంచాలని, అలాగే సాధారణ మరణం పొందిన కార్మికునికి ఐదు లక్షల వరకు పెంచాలన్నారు.

**ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షునిగా గాజులపల్లి సూర్యకుమార్ ప్రధాన కార్యదర్శి మహబూబ్ వలి.**

పోరుమామిళ్ల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) నూతన యూనియన్ అధ్యక్షులు గాజులపల్లె సూర్యకుమార్, ప్రధాన కార్యదర్శి మహబుబ్ వళి, 9 మంది కార్యవర్గ సభ్యులు కిరణ్ భాష, పెద్ద మస్తాన్, చిన్న ఉసేన్ పీరా, సీతా ప్రతాపు చిన్న రఫీ ఇమ్రాన్ మద్దు రమణ ఎస్ భాష కోశాధికారిగా మల్లికార్జున మరియు13 మంది గా కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఎలక్ట్రిషన్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భరప్రసాద్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ నాయకులు మిట్ట నారాయణ, వెంకటరెడ్డి, ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్‌డి విజయ జ్యోతి**



కడప, మేజర్‌న్యూస్ : నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ శాసన మండలి సెషన్లు ప్రారంభమవుతున్నాయి. ఈ సెషన్లలో రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం, ప్రాథమిక సదుపాయాల వంటి ప్రాధాన్య సమస్యలను చర్చించి, వాటి పరిష్కారాలకు శాసనమండలి వేదికను సమర్థవంతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని డిసిసి అధ్యక్షులు విజయ జ్యోతి నొక్కిచెప్పారు. ఆదివారం ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేకంగా కడప పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ నియోజకవర్గాల్లోని ప్రజల ఆందోళనలు, అవస రాలను ప్రతిబింబించేలా కృషి చేయాలని ఆమె ఆశించారు. అన్ని పార్టీల ప్రతినిధులు పక్షపాతం లేకుండా ప్రజా సమస్యలపై కేంద్రీకృతమవ్వాలి. ప్రాదేశిక అభివృద్ధి, రోజువారీ సవాళ్లు, ఉపాధి అవకాశాలు సామాజిక న్యా యం వంటి అంశాలపై స్పష్టమైన చర్యలు ప్రతిపాదించాలి.ఈ సెషన్లను "ప్రజా వేదిక"గా మార్చి, పారదర్శకతతో పనిచేయాలని కోరుతూ, ప్రజా స్వామ్య ప్రక్రియలో విశ్వాసాన్ని పునరుద్ధరించాల్సిందిగా ఆమె డిమాండ్ చేశారు.

## వైవీయూ వీసీగా ఆచార్య ఫణితి ప్రకాష్ బాబు నేడు బాధ్యతల స్వీకరణ



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య ఫణితి ప్రకాష్ బాబు సోమవారం ఉదయం 10 గంటలకు వీసీ చాంబర్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ బయోటెక్నాలజీ అండ్ బయోఇన్ఫర్మేటిక్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్‌గా ఉన్న ఫణితి ప్రకాష్ బాబును వైవీయూ వీసీగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఈ నెల 18వ తేదీన జిఓఎంఎస్ నెంబర్ 6ను విడుదల చేసిన విషయం తెలిసిందే.ఈ విశ్వవిద్యాలయం ఏర్పాట్లు పూర్తి చేసింది. బాధ్యతల స్వీకరణ అనంతరం ప్రిన్సిపాల్స్, డీన్‌లు, వివిధ విభాగాల డైరెక్టర్లు, అధ్యాపకులు, సిబ్బందితో విడివిడిగా సమావేశం కానున్నారు. నూతన వైస్ చాన్సిలర్ కు స్వాగతం పలికేందుకు విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది సంసిద్ధంగా ఉన్నారని ప్రజాసంబంధాల విభాగ సంచాలకులు డా.పి.సరిత పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ఆయాల యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక




**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** స్థానిక షాది మహాల్ నందుఏఐటీయూసీ అనుబంధమైన సంస్థ ఆధ్వర్యంలోప్రభుత్వ పాఠశాలల ఆయాల యూనియన్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు ఆదివారం తెలిపారు .అధ్యక్షురాలు విమల, ఉపాధ్యక్షురాలు హసీనా, వెంకటరత్నమ్మ, కార్యదర్శి యశోద, సహాయ కార్యదర్శిలు నేత్రావతి, రామలక్ష్మమ్మ నూర్జహాన్, కోశాధికారి లోకేష్ యూనియన్ సలహా దారులు నర్సింహులు, వేణు గోపాల్ రెడ్డి లను ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి యశోద మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా అరకొర వేతనాలతో ఆయమ్మలు ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలల్లో పనిచేస్తున్నారని, వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, గుర్తింపు కార్డులు యూనిఫాం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మాదిగల ఇళ్లకి రక్షణ కల్పించండి...అగ్రవర్ణ కులస్తులు దౌర్జన్యం



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం పీలేరు మండలం లోని జాండ్ల పంచాయతీ బసిరెడ్డిగారి పల్లి మాదిగ పల్లె లో సిద్ధారెడ్డి అనే వ్యక్తి దౌర్జన్యంగా జెసిబి సహాయంతో ఇండ్ల వార నాటుకున్న చెట్లను పెరికి వేయడం చాలా దారుణమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఆ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులు తో మాట్లాడి అక్కడి జరుగుతున్న అన్యాయంపై ఆరా తీశారు ఇలాంటి దారుణం ఎక్కడ జరగలేదని ఒక దళిత గ్రామానికి రక్షణ లేకుండా పోతుందని వారి సొంత భూమి అయితే రాత్రికి రాత్రే జెసిబి లతో పీకి వేయాల్సిన పని ఏమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ జెసిబి తో చదును చేస్తుండగా అక్కడ నివాసస్తులు అడ్డుకొని ఇది మా ఎండ్ల జాగా ఇక్కడ ఎటువంటి పనులు చేయొద్దని ఆక్షేపించారు దీంతో అతను మీ ఇండ్ల దగ్గర చేయలేదు మేం పక్కన మా భూమి చదును చేసుకుంటున్నామని మాయమాటలు చెప్పి శనివారం రాత్రి వేకువజామున అందరూ నిద్రలోకి జారుకున్న సమయంలో జెసిబి సహాయంతో టెంకాయ చెట్లను వేర్లతో సహా తీసి గుంతలోడి గుంతలో పూడ్చివేశారు ఉదయం నిద్ర లేచి చూడగానే గ్రామస్తులు హవాక్కయ్యారు ఇదేమని ప్రశ్నించగా వారిని ఇష్టమొచ్చినట్లు దౌర్జన్యంగా కులం పేరుతో దూషిస్తూ మీకు దిక్కునచోటి చెప్పుకోండి ఇది నా పొలము మీకేమన్నా పట్టాలు ఉంటే తెచ్చుకొని కొలిపించుకోండి అని వారిపై దౌర్జన్యం చేయడంతో విదిలేని పరిస్థితిలో ఎమ్మార్పీఎస్ నాయకులను ఆశ్రయించి మేము గత 100 సంవత్సరాలు నుండి ఇక్కడ ఊరు ఉన్నదని కానీ సిద్ధారెడ్డి అనే వ్యక్తి దౌర్జన్యంగా మా ఇండ్ల పైకి వచ్చి మా స్థలాలు కబ్జా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై గ్రామస్తులు పీలేరు పోలీసులను ఆశ్రయించారు ఈ మేరకు పోలీసులు విచారించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి నట్లు తెలిపారు ఏది ఏమైనా రెవెన్యూ అధికారులు ఆ గ్రామానికి సంబంధించి సరిహద్దులు చూపి గ్రామ స్థలానికి రక్షణ కల్పించాలని బాధితులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, ఎంఎస్పి సీనియర్ నాయకులు ఈపూరి వెంకటరమణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే యోధుడు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ అస్తమయం

– అశ్రునయనాల మధ్య ముగిసిన అంత్యక్రియలు – నివాళులర్పించిన పట్టణంలోని ప్రముఖులు





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కరాటేలో అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటిన యోధుడు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ ఇకలేరు. ఆరోగ్యం పూర్తిగా విషమించడంతో ఆదివారం వేకుజామున ఆయన కన్నుమూశారు. అశ్రునయనాల మధ్య ఆయన అంత్యక్రియలు ముగిశాయి. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే షాజహాన్ బాషా,వైఎస్ఆర్సిపి మదనపల్లి నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,జనసేన నాయ కులు గంగారపు రాందాస్ చౌదరి, విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఇతర రాజకీయ ప్రముఖులు, వ్యాపార వేత్తలు పాత్రికేయులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ కరాటేలో ఎంతోమందిని అంతర్జాతీ యంగా తీర్చిదిద్ది వేలాది పతకాలతో పాటు, అవార్డులను సాధించారన్నారు. కరాటేనే ఆశా, శ్వాసగా జీవించి ఎంతోమందికి శిక్షణ ఇచ్చి ఛాంపియన్లుగా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కరాటేలోనే కాకుండా బీసీ నాయకుడిగా,పాత్రికేయుడు,సమాజ సేవకుడిగాఆయనఅమూల్యమైనసేవలు అందించారని కొనియాడారు. మధ్యాహ్నం 3 గంటలకు అశ్రు నయనాల మధ్య ప్రారంభమై అంకిశెట్టిపల్లి సమీపంలోని మూడో ఏరు వద్ద అంత్యక్రియలు ముగిశాయి. దీంతో ఒకశకం ముగిసినట్లయింది.